RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 142 పేజీలు: 08 శుక్రవారం07నవంబర్2025




# భారత్‌లో స్టార్ లింక్ సేవలు

**ప్రజా గొంతుక డెస్క్** శాటిలైట్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ చేపట్టిన స్టార్‌లింక్ ప్రాజెక్టు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చాలాచోట్ల టెస్ట్ రన్ పూర్తి చేసుకుంది. అవన్నీ విజయవంతమయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం ద్వారా స్టార్‌లింక్ అధికారికంగా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. చివరి మైలు వరకు కనెక్టివిటీని అందించడంలో ఉన్న అంతరాలను ఈ ప్రాజెక్టు పూరిస్తుంది. గ్రామీణ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ సౌకర్యాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులోకి వస్తుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో స్టార్‌లింక్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి వీరేంద్ర సింగ్ 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' పై సంతకం చేశారు. డిజిటల్ మహారాష్ట్ర మిషన్‌లో భాగమైన ఈ ప్రాజెక్ట్, స్టార్‌లింక్ భారత ప్రభుత్వం నుంచి అన్ని నియంత్రణ అనుమతులను పొందిన తర్వాత కొనసాగుతుంది.




# గ్రామ సచివాలయాల పేరు మార్పు

**ప్రజా గొంతుక డెస్క్** అధికారుల సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఆయన మాట్లాడుతూ, "గ్రామ సచివాలయాల వ్యవస్థ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే విధంగా రూపకల్పన చేయాలి. అందుకే వాటిని విజన్ యూనిట్స్‌గా మార్చుతున్నాం. ఇవి భవిష్యత్తులో ప్రజా సేవలకు కేంద్ర బిందువుగా నిలుస్తాయి" అని చెప్పారు.ఇకపై ఈ విజన్ యూనిట్స్ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, సమర్థంగా అందించేందుకు ప్రత్యేక సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. పౌరులకు అవసరమైన సంక్షేమ పథకాలు, రికార్డులు, సర్టిఫికేట్లు, ప్రభుత్వ సహాయ పథకాలను ఒకే వేదికపై అందించే విధంగా ఈ యూనిట్స్ పని చేయనున్నాయి.



# మూడేళ్లలో 27 బ్రిడ్జీలు కూలిపోయాయి.

**ప్రజా గొంతుక డెస్క్** దేశ అభివృద్ధికి అపారమైన కృషి చేసిన బీహార్ ప్రజల పట్ల ఎన్‌డిఎ ప్రభుత్వానికి గౌరవం లేదనికాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ అన్నారు. బీహార్‌లో గత మూడేళ్లలో 27 బ్రిడ్జీలు కూలిపోయాయని, ఎన్‌డిఎ ప్రభుత్వంలో మౌలికసదుపాయాల అభివృద్ధి కుంటుపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సర్కారు బడుల్లో కంప్యూటర్ టీచర్లు.

## నిరుద్యోగులకు భారీ గుడ్ న్యూస్

**ప్రజా గొంతుక డెస్క్** రాష్ట్రంలో కొలువుల జాతరకు తెర లేవనుంది. నిరుద్యోగులకు రేవంత్ సర్కారు త్వరలో భారీ గుడ్ న్యూస్వినిపించనుంది.తెలంగాణలోని ప్రభుత్వ స్కూళ్లలో 2,837 కంప్యూటర్ టీచర్లను (ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లు) నియమించనున్నారు.విద్యార్థులకు ఐటీలో శిక్షణ ఇవ్వడానికి ఔట్ సోర్సింగ్ విధానంలో టీచర్లను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.



# ప్రపంచ స్థాయి బ్యాంకులు అవసరం!




**ప్రజా గొంతుక డెస్క్** దేశానికి ప్రపంచ స్థాయి బ్యాంకులు అవసరమని, ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్, ఇతర బ్యాంకులతో చర్చలు జరుగుతున్నాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

# తల నరుక్కుంటా కానీ టోపీతో ఓట్లు అడగను....

**ప్రజా గొంతుక డెస్క్** రాష్ట్రంలో కేసీఆర్ గడీని బద్దలు కొట్టింది బీజేపీనే అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు.ఎన్నికలు రాగానే ముస్లింల టోపీ పెట్టుకోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటు అయిపోయిందని విమర్శించారు. ఎక్కడ ఎన్నికలు వచ్చినా ముస్లిం టోపీ పెట్టుకోవడం, పాకిస్తాన్‌ను పొగడటం వంటివి చేస్తారని మండిపడ్డారు. తన వరకూ వస్తే.. తల అయినా నరుక్కుంటా కానీ ముస్లిం టోపీ పెట్టుకొని మాత్రం ఓట్లు అడుక్కోను అని కీలక వ్యాఖ్యలు చేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం07నవంబర్2025

# కాసిపేట రెండవ గని లో సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఏ ఐ టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా గురువారం కాసిపేట -2 వ గని పై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ ) గుర్తింపు సంఘం పిలుపుమేరకు సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినారు అనంతరం మాట్లాడుతూ. యాజమాన్యం సంవత్సర కాలంగా నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలి. మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ పాత పద్ధతిలోనే కొనసాగేలా చొరవ చూపాలి. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు అందజేయాలి.. సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకం ను అమలు చేయాలి. అలవెన్స్ పై విధించే ఆదాయపన్ను ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలి. వికే కోల్ మైన్ మరియు జె కే ఎక్స్టెన్షన్ ఒ సి లలో పర్మనెంట్ ఉద్యోగులతోనే నడపాలి. మారుపేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యను మానవతా దృక్పథంతో విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి ఉద్యోగం కల్పించాలి. డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి మళ్లీ ఒక అవకాశం కల్పించాలి. డిసిప్లినరీ చర్యలలో భాగంగా కార్మికులపై తీవ్ర ఒత్తిడి కల్పించే 150 మస్టర్లు చేయాలనే సర్కులర్ ను రద్దు చెయ్యాలి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలి. ఓవర్ మెన్ గా అర్హత పొందిన సీనియర్ మైనింగ్ సర్దార్లకు డిప్లొమా హోల్డర్లకు ఓవర్ మెన్ గా పదోన్నతి కల్పించాలి. అదేవిధంగా కాసిపేట-2 గనిలో సేఫ్టీ గ్లౌజులు, కోల్ కటింగ్ డ్రిల్ రాడ్లు, కోల్ కటింగ్ బిట్లు, సపోర్టింగ్ బిట్లు, ఎస్ డి ఎల్ స్పేర్ పార్ట్స్ నాణ్యమైన పనిముట్లు తెప్పించాలని అలాగే ఇటీవల కాలంలో ఏఐటీయూసీ యూనియన్ పై సిఐటియు ఐ ఎన్ టి యు సి సంఘాల.అసత్య ప్రచారాన్ని తప్పు పట్టారు మార్చ్ నెలలో నిర్వహించిన స్ట్రక్చరల్ మీటింగ్లో సంవత్సరంలో 150 మస్టర్లు తప్పనిసరి చేస్తూ నిబంధన తీసుకొస్తున్న క్రమంలో యాజమాన్యానికి ఏఐటియుసి యూనియన్ మద్దతుగా ఉండి కార్మికుల ను మోసం చేస్తున్నది అనీ అసత్య ప్రచారాలను కార్మికులు నమ్మవద్దని.గతంలో కార్మికులకు సొంత ఇంటి పథకంపై సిఐటియు చేసిన సంతకాల సేకరణ వారి అస్తిత్వాన్ని.కాపాడుకోవడానికి తప్ప దానివల్ల కార్మికులకు ఒరిగిందేమీ లేదని. సిఐటియు సంఘానిది ప్రచార ఆర్భాటం ఎక్కువ పోరాటం తక్కువ అని ఎద్దేవా చేశారు. ఎప్పటికైనా కార్మికుల పక్షాన పోరాడే ఏకైక సంఘం ఏఐటియుసి అని కార్మికులకు అన్యాయం జరిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామన్నారు. కార్మికుల సమస్యలపై గుర్తింపు సంఘం పోరాటాలకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సంబంధిత గాని మేనేజర్ జి.లక్ష్మీనారాయణ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి నరసయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బొద్దుల వెంకటేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు కృష్ణ చారి కమిటీ సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, సాగర్, అరుణ్ కుమార్, రత్నం రాయలింగు, నిలయ్య తిరుపతి, సురేష్, అంజి, కుమార్, నరేందర్, నవీన్, ఏసు, కార్యకర్తలు పాలుగోన్నారు

## ఉస్మానియాలో బిసి విద్యార్థులు చేస్తున్న దీక్షలకు
# పద్మశాలి సంఘం సంఘీభావ దీక్ష



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా గురువారం పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో. ఉస్మానియా యూనివర్సిటీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై విద్యార్థుల దీక్షలకు మద్దతుగా సంఘీభావ దీక్షను గాంధీ పార్క్ లో నిర్వహించినారు ఈ సందర్భంగా అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఉద్యోగ విద్య స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అగ్రవర్ణాలు అడ్డుకోవడం చాలా బాధాకరమైన విషయమని దేశవ్యాప్తంగా 10%గా కూడా లేని అగ్రవర్ణాలకు ఆగమేగాల మీద కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేసిన బీసీ సంఘాలుగా మేము ఆందోళన బాట పట్టలేదని 56%గా ఉన్న బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా అగ్రవర్ణాలు హైకోర్టుకు సుప్రీంకోర్టుకు పోవడం విచారించదగ్గ విషయమని మెజార్టీ ప్రజలుగా ఉన్నాం బీసీలు సర్పంచ్ లు గా ఎంపీటీసీగా జెడ్పీటీసీలుగా కార్పొరేటర్లుగా గెలిస్తే ఓర్వలేని కొంత మంది తమ బీసీ వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకొని 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సహకరించాలని విజ్ఞప్తి చేసినారు లేనియెడల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాటు ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో కూడా బీసీలందరూ ఏకమై ఈ అగ్రవర్ణాల పార్టీలకు ఓటు ద్వారా బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. ఉస్మానియాలో బీసీ విద్యార్థులు చేస్తున్న దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని మరో తెలంగాణ ఉద్యమం రూపుదిద్దుకోక ముందే బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలను అడ్డుకోకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వేముల అశోక్,చెలిమెల అంజన్న, అంకం సతీష్, విద్యార్థి సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు

## నల్లగొండ నియోజకవర్గంలోని 1300 మంది
# లబ్ధిదారులకు దళిత బంధు నిధులు విడుదల చేయాలి ..గాదె నరసింహ



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:06 రాష్ట్ర ప్రభుత్వం 1300 మంది దళిత బంధు లబ్ధిదారులకు మూడు లక్షల చొప్పున నల్లగొండ నియోజకవర్గం లో నిధులు మంజూరయ్యాయి నల్గొండ నియోజకవర్గంలోని దళిత బంధువు లబ్ధిదారులకు 3 లక్షల చొప్పున బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేసి నిధులు మంజూరు చేశారు అట్టి నిధులను ఇవ్వకుండా ప్రభుత్వం నియంత్రిస్తుంది ఈరోజు నల్గొండ పట్టణంలోని అంబేద్కర్ భవనములో దళిత బంధు లబ్ధిదారుల నల్లగొండ టౌన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం దళిత బంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతామన్నారు నవంబర్ 10 తర్వాత మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు నిరవధికంగా కూర్చొని దళిత బందు సాధించుకునే వరకు పోరాడదాం అని పిలుపునిచ్చారు నల్గొండ మండలం తిప్పర్తి మండలం కనగల్ మండలం మాడుగులపల్లి మండలంలోని లబ్ధిదారులు 1300 మంది కదిలి రావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం ప్రతి వార్డు,గ్రామంలో దళిత బంద్ లబ్ధిదారులు సమావేశమై ఈ జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ మంత్రి స్పందించి నిధులు విడుదల చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు కత్తుల యాదయ్య తీగల ఎల్లేష్ కత్తుల రవికుమార్ కత్తుల జానయ్య తీగల కృష్ణ శ్రీశైలం ఈదుల వెంకటేశం ఎన్నమల్ల సైదులు బొంగరాల నాగయ్య బొట్టు రమేష్ కుమార్, పెరమళ్ళ జనార్ధన్ వేముల హరి తక్కిళ్ళ హరి శంకర్ మంద యాదయ్య ఎం ఈశ్వరయ్య మంద శివయ్య పులి శివకుమార్ మాతంగి ప్రభాకర్ కె చైత్ర కుమార్ పాల్గొన్నారు .

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన
# మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని దీక్షిత




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ గురువారం 69వ ఎస్ జి ఎఫ్ కరాటే పోటీల్లో. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న దీక్షిత గత నెల సెప్టెంబర్ 20 తారీకున జరిగిన జిల్లా సెలక్షన్ పోటీల్లో 26 కె.జి విభాగంలో అండర్ 14 (స్పారింగ్ ఫైట్) లో పాల్గొని గెలిచి ఈనెల 3 వ తేదీన. నిర్వహించిన జోనల్ సెలక్షన్ పోటీల్లో పాల్గొని ఎంపికైంది , 4వ తరగతి చదువుతున్న దీక్షిత తండ్రి రవీందర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దీక్షితను కోచ్ జూల శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్టాఫ్ అభినందించారు, ప్రధానోపాధ్యాయురాలు వైద్య వనజ మాట్లాడుతూ ఇటువంటి క్రీడలను ప్రోత్సహిస్తున్నటువంటి కలెక్టర్ డీఈఓ యాదయ్య డివైస్ ఓ హనుమంత్ రెడ్డి ఎస్ జి ఎఫ్ సెక్రటరీ యాకూబ్ కి అభినందనలు తెలియజేశారు, పిల్లలకు చదువుతోపాటు మానసిక ఉల్లసానికి శారీరక దారుఢ్యానికి ముఖ్యంగా ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ కరాటే ఇలాంటివి నేర్చుకోవడం వలన వారికి వారే రక్షకులుగా ఉంటూ వారికి మనోధైర్యం పెరుగుతుంది అని తెలియజేశారు.

# 42శాతంరిజర్వేషన్సాధనకుబీసీలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి




రాజకీయ ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మౌన దీక్షవలిగొండ నవంబర్ 6 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రాజకీయ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు బీసీల ఉద్యమానికి రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని వారు డిమాండ్ చేశారు హక్కుల సాధన కోసం తాడోపేడో తేల్చుకోవడానికి బీసీ సోదరులు అవసరమైతే త్యాగాలకు సిద్ధపడాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి గాజుల ఆంజనేయులు మెరుగు వెంకటేశంఈర్లపల్లి ముత్యాలు, నానచర్ల రమేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ నాయకులు బొడిగె సుదర్శన్ సుద్దాల సాయికుమార్ బీసీ నాయకులు వేల్పుల యాద మల్లయ్యనాన్నంచర్ల రమేష్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులుఉద్యమకారుడు జోగు అంజయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ బిఎస్పి నాయకులు గుండు కృష్ణ గౌడ్ చేగురి అజయ్ పట్నం బాలయ్య పబ్బు స్వామి సేట్టయ్యకొండూరు సత్తయ్య. తదితరులు పాల్గొన్నారు




# చెకిముకి పోస్టర్ ఆవిష్కరణ

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపోందించేందుకు జన విజ్ఞాన వేదిక(%జీఎఎ%) ఆధ్వర్యంలోచెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారిని నెల్లుట్ల జానకి తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ హై స్కూల్ తరిగొప్పుల పాఠశాల ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు, అనంతరం మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సాధ్వినియోగం చేసుకోవాలని అన్నారు. అందుకు కృషి చేస్తున్న జన విజ్ఞాన కేంద్రం (%జీఎఎ%)ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఆవుల అమర్ నాథ్, ప్రధానోపాధ్యాయురాలు పాలేపు విజయ, ఉపాధ్యాయులు %వీస%. యూసుఫ్ పాషా, దొంతుల శ్రీనివాస్, నాగవెల్లి అనిత, కవిత శ్రీ, కుమారస్వామి, సంధ్య, వసంత్ నాయక్, నాగార్జున, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి



పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్06) హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో పోచమ్మ తల్లీ దేవాలయ ఆవరణలో గ్రామంలోని పశువులకు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 125 తెల్లజాతి పశువులకు మరియు నల్లజాతి 115 జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయటం జరిగింని డాక్టర్ సునీల్ తెలిపారుజ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు తప్పనిసరిగా టీకాలు వేసుకొని మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్త పడాలని వివరించారు అలాగే రాజస్థాన్,గుజరాత్, పశ్చిమ బెంగాల్ లొ కేరళ తమిళనాడు రాష్ట్రాలలో పశు సంపద పూర్తిగ లేకుండా నష్టపోవడం జరిగిందని అయన అన్నారుఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు,మరియు రవి, సదానందం, గ్రామ రైతులు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి,దాసరి రాజిరెడ్డి,దాసరి లక్ష్మరెడ్డి, చిలుకల కొమురయ్య, పైడీ,పెద్దిరెడ్డి హేమంత్ రెడ్డి, తాళ్ల తిరుపతి, నవయుగ సొసైటీ డైరెక్టర్ కర్ర ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ కోర్టుల్లో స్పెషల్ లోక్ అదాలత్.




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు నవంబర్ 15న సుల్తానాబాద్ కోర్టుల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జడ్జి గణేష్ సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. మూడు సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు, చెక్ బౌన్స్ కేసులు స్పెషల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎజిపి దూడం ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, వోడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, చీకటి సంతోష్, నర్సయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్, స్నేహ, రామకృష్ణ పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# రైతులు వ్యవసాయం నుండి వెళ్లిపోయేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది

## తెలంగాణ రైతుసంఘంరాష్ట్ర అధ్యక్షులు పి సుదర్శన్ రావు



ప్రజాగొంతుక న్యూస్ // సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు తల్లాడ వాసవి కళ్యాణమండపంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు అధ్యక్షతన సత్తుపల్లి డివిజన్ మహాసభ గురువారం నిర్వహించారు మాట్లాడుతూ, రైతులను వ్యవసాయం నుండి దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు, అమెరికా నుండి పత్తి గోధుమపాలు కోడిపంది మాంసాలు దిగుమతి అనుమతిస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వదేశీ వ్యవసాయానికి మంగళం పాడుతుందని ఆరోపించారు, రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు కేంద్ర ప్రభుత్వ విధానాలు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ నిబంధనలు పత్తి రైతులను దోస పెడుతున్నాయన్నారు ఎకరానికి ఏడుపుంతాల పరిమితి ఎనిమిదిలో ప్రేమ శాతం కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ పత్తి రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నాయని పత్తి కొనుగోలు నిరాకరణకై ప్రభుత్వం తీసుకొచ్చిన కఠిన నిబంధనలు ఎత్తివేసి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్కు 8110 రూపాయలు మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాలతో పత్తి నాణ్యత దెబ్బతిన్నదని, ఒకవైపు దిగుబడి తగ్గి రైతు లబోదివో అంటుంటే సిసిఐ నిబంధనలు మద్దతు ధరలు లేకుండా పోయాయి అన్నారు అన్ని నిబంధనలు ఎత్తివేసి మద్దతు ధరకు ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా కౌలు రైతులు సాగులో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వారికి అవసరమైన సబ్సిడీలు బ్యాంకు రుణాలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం భూభారతలో భాగంగా అందజేయాల డిమాండ్ చేశారు పంటల ప్రణాళికల రూపొందించి అమలు చేయాలని కోరారు, సమస్యల పరిష్కారం కోసం రైతులు సంఘటితంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు, కార్యక్రమంలో, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సీనియర్ నాయకులు తాత భాస్కరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, శీలం పకీరమ్మ, అయినాల రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు



# గీతపనివారల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఎర్ర రమేష్ గౌడ్ భువనగిరి నవంబర్ 7 ప్రజా గొంతు ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలోగీతపనివారలకు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్ గ్రేషియో బకాయిలను వెంటనే విడుదల చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు రామన్నపేట గీత పని వారలసంఘం ఆధ్వర్యంలో గురువారంధర్నా నిర్వహించడం జరిగింది, ఈ ధర్నా కార్యక్రమానికి గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్గ్రేషన్ 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు తాత్కాలికంగా గాయపడిన వారికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని, అన్నారు ప్రభుత్వ సివిల్ సర్జన్ పర్యవేక్షణలో సర్టిఫికెట్లు అందజేయాలని, ప్రతి సొసైటీకి టిఎఫ్టిలకు గ్రామాల పునాదిగా వనం పెంపకాలకు 560 జీవో ప్రకారం ఐదు నుండి పది ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ప్రమాదవశాత్తు గీత పనివారలు చనిపోయినట్లయితే అతని భార్యకు వెంటనే పెన్షన్ ఇవ్వాలని, 50 ఏండ్లు నిండిన గీత వృత్తిదారులు ఫించను వెంటనే మంజూరు చేయాలని,అన్నారు ఈ కార్యక్రమంలో గీత పనివారలసంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపనివారల సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గీతపనివారల నాయకులు బాలగోని నర్సింహ్మా, బత్తుల సత్తయ్య, చెరుకు శివరాజ్, నోముల వెంకటేశ్, కూనూరు నర్సింహ్మా, పల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## వర్గపోరులో ముందు ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్సీ విమర్శలు

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డిప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 06) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరులో ముందు ఉండాలని ఉద్దేశంతోనే ఎమ్మెల్సీ మధుసూదనాచారి ప్రజా ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. అకాల వర్షాలకు ముంపు బాధితులను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించింది వారికి కనబడలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏనాడైనా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించారా బాధితులను మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్షంగా పరామర్శించిన దాఖలాలు ఉన్నాయా, ఏకకాలంలో పెద్ద మొత్తంలో రైతులకు లక్షలలో రుణమాఫీ చేసిన పరిస్థితి ఉందా ,వీటికి ఎమ్మెల్సీ మధుసూదనాచారి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధికోసం రైతులను వాడుకోవద్దని సూచించారు. వ్యవసాయ అధికారులు సర్వే చేస్తున్నారని, నష్టపోయిన ప్రతి ఎకరానికి నష్టపరిహారం అందిస్తామని రైతులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. 2018 ఎన్నికలలో భూపాలపల్లిలో ప్రజా నిర్ణయంలో మూడో స్థానానికి పడిపోయిన మధుసూదనాచారి ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కౌంట్ డౌన్ ఎప్పుడో స్టార్ట్ అయిందని అతి తక్కువ సమయంలో ఆ పార్టీ కనుమరుగు అవుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ రుణమాఫీ, బోనస్ ఇస్తున్నది కనపడకపోవడం విడ్డూరమన్నారు. స్వలాభం కోసం విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, ఆకుతోట సమ్మిరెడ్డి, బాసని రవి, మారపల్లి వరదరాజు, మార్కండేయ వడ్డేపల్లి శ్రీనివాస్, వలపదాసు రాము,వీరన్న,చిరంజీవి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం ఐక్యత కోసమే సభ్యత్వ నమోదు









ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక అభిరామ్ టవర్స్లో నిర్వహించిన సమావేశంలో ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలస్వామి చేకూరి వినోద మక్కెన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత,సంక్షేమం కోసం కృషి చేయడమే సభ్యత్వ నమోదు ఉద్దేశమని తెలిపారు.ప్రెస్ క్లబ్ ద్వారా పాత్రికేయుల హక్కులను కాపాడుతూ వారికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.కొత్తగా సభ్యత్వం పొందుతున్న పాత్రికేయులు క్లబ్ నియమావళిని కచ్చితంగా పాటించాలని జర్నలిస్టుల విలువలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి,ప్రధాన కార్యదర్శి చేకూరి వినోద్,కోశాధికారి పల్లపోతు ప్రసాద్,సహాయ కార్యదర్శిలుగా బిక్కీ లక్ష్మణ్ వేములకొండ రాము దుబాసి రాజేష్ ప్రచార కార్యదర్శులు వేముల నవీన్ కుమార్ చల్లా శ్రీనివాసరెడ్డి కటికల శ్యామ్ కోట వెంకట్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# "మల్యాలలో యువకుడి ఆత్మహత్యాయత్నం

ప్రజా గొంతుక / మల్యాల నవంబర్006 మల్యాల మండల పోలీస్ స్టేషన్ గేట్ గోడ ఎక్కి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఎం డీ అఖిల్ అనే యువకుడి ఆత్మహత్యాయత్నం.నూకపల్లి కి చెందిన ఎండీ అఖిల్ తల్లి కొద్ది రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోగా, తన తల్లి మృతి కి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# జూబ్లీహిల్స్ ప్రచారంలో లో దాసరి మనోహర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి బూత్ ఇన్చార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జూబ్లీహిల్స్ లోని షేక్పేట్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని, బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ,జూబ్లీహిల్స్ లో మాగంటి సునీత గెలుపు పార్టీ గౌరవానికి ప్రతీక. ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చుని" అన్నారు.తదనంతరం బూత్ ఇన్చార్జిలకు ఎన్నికల వ్యూహం, ఓటర్లతో సంబంధాల బలోపేతం, మద్దతు విస్తరణ పై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ స్థానిక నాయకులు, పెద్దపల్లి బి ఆర్ఎస్ నాయకులు మోబిన్ ,అజీజ్, జావేద్, మొక్కిం, కార్తీక్, రఫీక్, ఖాదర్ , ఆదిల్,బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కొండగట్టు భక్తులపై పూజల పేరుపై భారం మోపడానికి వీల్లేదని బిజెపి మల్యాల మండల బీజేపీ ఆధ్వర్యంలో సూపర్డెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ప్రజా గొంతుక / మల్యాల నవంబర్006 తెలంగాణలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంలో ఒకటైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అర్జిత సేవలు ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి ధరలను పెంచవద్దని ఈ దేవస్థానానికి సామాన్యుల భక్తులు వస్తారు కాబట్టి వారి మీద అధిక భారం మోపద్దని భక్తులకు ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దు. మొదటగా భక్తులకు కొండగట్టులో మూత్రశాలలు మరియు వసతి గృహాలు ఏర్పాటు చేయాలి. కోనేటిలో కనీసం వారానికి ఒకసారైనా నీటిని విడుదల చేసే ప్రయత్నం చేయాలి. కొండగట్టు అభివృద్ధికి మీరు చేసే ప్రతి పనికి మేము సహకరిస్తున్నాం. కాకపోతే హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఈ పని చేసిన ఉపేక్షించలేదని ధర నిర్ణయాన్ని వెంటనే ఉపసహరించు కోవాలని లేకపోతే బిజెపి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని కొండగట్టు సూపర్డెంట్ సునీల్ రావు మరియు హరినాథ్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజులు మల్లేశం. మాజీ ఎంపీటీసీ సంఘని రవి. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ .బొట్ల ప్రసాద్. కోన శ్రీనివాస్. మల్లేశం యాదవ్. గౌతమ్. బండారి రాజు. నీలం రవి. నక్కా ఆనందం. రాఘవేంద్ర. జిల్లాల రమేష్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## రి క్రియేషన్ క్లబ్ లో ఏ పంటలు పండించారు ఎట్లా నాలా పర్మిషన్ ఇచ్చారు

మహమ్మాదాబాద్ నవంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లామహమ్మాదాబాద్ మండల కేంద్రం లో జరుగుతున్న క్రియేషన్ క్లబ్ ను గ్రామస్థులు సామాజిక కార్యకర్త దిడ్డి కాడి గోపాల్ మాట్లాడుతూ 1992 నిర్మాణం చేపట్టాగా గత 30 స రాలుగా ఉన్నా భావననికి రెవిన్యూ అధికారులు కండ్లు మూసుకొని నాలా పర్మిషన్ ఇవ్వడం ఏమిటి అని గ్రామస్తులు పెద్ద మొత్తము లో తహసీల్దార్ కార్యాలయం ముందు డిమాండ్ చేశారు.మాజీ సర్పంచ్ రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామ నడిబొడ్డున వ్యవసాయ పొలం ఎక్కడిది. మాకు షాటిలైట్ లో చుసిన కనబడటం లేదు. మరి రెవిన్యూ అధికారులకు. పోలీస్ వారికీ ఎట్లా కనిపిస్తుంది అని అన్నారు. వెంటనే సదురు స్థలం గ్రామానికి ఇచ్చి ప్రభుత్వ కార్యాలయం నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో. సామజిక నేతలు. డి. గోపాల్. రాజేశ్వర్. జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత. ఏరావండ్ల పవన్ కుమార్.గాజుల సాబీర్.గోవర్ధన్ రెడ్డి. చింతకింది. కేశవులు.పత్తి గోపాల్. దస్తయ్య.కృష్ణ. శ్రీశైలం. గోపాల్. శ్రీనివాస్. మరియు వివిధ యూవజన సంఘం. సభ్యులు. పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం07నవంబర్2025

## ఇస్నాపూర్‌లో ఘనంగా నిర్వహించిన కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 06 కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్‌లోని శ్రీ శ్రీ శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా కార్తీక దీపోత్సవ వేడుకను ఇస్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీటీసీ శ్రీమతి గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవం నిర్వహించడం మన సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు ఇస్నాపూర్‌లో జరిగిన ఈ దీపోత్సవం భక్తి వాతావరణాన్ని మరింత అలరించింది అని అన్నారు తరువాత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులను ప్రోత్సహిస్తూ ప్రిథ్వీరాజ్ అభినందనలు తెలిపారు అనంతరం ప్రిథ్వీరాజ్ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు దీపాల కాంతితో ఆలయం మరియు గ్రామ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి

## ప్రకృతితో సన్నిహితంగా విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్‌లోపాల్గొన్నమాదిరిప్రిథ్వీరాజ్



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 06 పటాన్‌చెరు జె పి ఫార్మ్స్‌లో సేంద్రియ వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో యూరోకిడ్జ్ స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొని సేంద్రియ పద్ధతుల్లో పంటల పెంపకం సహజ ఎరువుల వినియోగం వంటి అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యం మహేష్ మాదిరి ప్రిథ్వీరాజ్ అభినందించారు విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ పర్యావరణ చైతన్యం మరియు సుస్థిర వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని ప్రిథ్వీరాజ్ సూచించారు



## రాష్ట్ర స్థాయి మల్లఖంబ్ పోటీలలో పాల్గొన్న త్రినిటి విద్యార్థులు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్)స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మల్లఖంబ్ పోటీలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని త్రినిటీ పాఠశాల నుండి పాల్గొన్న అండర్ 14 మరియు అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ 17 ఏళ్ల విభాగం (బాలురులో)శ్రీ హర్ష17 ఏళ్ల విభాగం (బాలికల్లో) స్టాండ్ బై చిత్రాక్షి, అక్షిత 14 ఏళ్ల విభాగం ( బాలురులో) బి. చరణ్ సాయి ,సిహెచ్. విగ్నేష్ ,స్టాండ్ బై యన్. వేద మానస్,14 ఏళ్ల విభాగం (బాలికలు) స్టాండ్ బై కే .ఆకాంక్ష టీం ఛాంపియన్షిప్ గెలుచుకున్న 17 ఏళ్ల విభాగం (బాలికలు) నల్గొండ ద్వితీయ స్థానంలో నిలిచింది.17 ఏళ్ల విభాగం (బాలికలు) నల్గొండ ప్రథమ స్థానంలో నిలిచింది.14 ఏళ్ల విభాగం (బాలురు) నల్గొండ ద్వితీయ స్థానంలో నిలిచింది.17 ఏళ్ల విభాగం (బాలురు) నల్గొండ ప్రథమ స్థానంలో నిలిచింది.నేషనల్ సెలెక్ట్ అయిన వాళ్లు నేషనల్స్ లో కూడా మెడల్స్ తెచ్చుకోవాలి అని అదే విధంగా నేషనల్ సెలెక్ట్ కానీ వాళ్లు బాగా ప్రాక్టీస్ చేసి అత్యున్నత ప్రతిభ కనపరచాలని ముందు ముందు పోటీలలో నెగ్గాలి అని పాఠశాల ప్రిన్సిపల్ కమ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జుని మంజుల ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కే వి బి కృష్ణ రావు మల్లఖంబ్ సమన్వయకర్తలు అనూష ,మౌనిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అయినా గోపాల్ ,కిరణ్, వెంకటేష్ ,నరేష్ ,కృష్ణమోహన్, స్వాతి ఈ విధమైన శిక్షణతో విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయిలలో ఉత్తమంగా నిలబెట్టాలని కోరారు.



### సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో

## కామ్రేడ్ సామినేని రామారావు హత్యను ఖండిస్తూ నిరసన...

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సామినేని రామారావు హత్యను ఖండిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సిపిఎం పార్టీలో సామినేని రామారావు ఉన్నంతకాలం మనం గ్రామంలో ముందుకు పోలేమని అక్కస్తో ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు రామారావును హతమార్చే విధంగా కుట్రలు చేసి హత్య చేయించారు హత్య గావించబడి ఎనిమిది రోజులు అవుతున్నా గానీ ఇంతవరకు నిందితులను గుర్తించలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు దీని వెనుక ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హస్తము ఉందని వల్లనే ఇప్పటివరకు నిందితులను పట్టుకోవడంలో పోలీసు వారు మీ సహాయత చూపిస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా హత్యకు సంబంధించి నిందితుల్ని గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలుపుకోవాలని పోలీసు శాఖకు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావుపులి కృష్ణయ్య పులి వెంకట నరసయ్య చల్లా నాగేశ్వరరావు సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్ కళ్యాణపుకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు .

## జగిత్యాల జిల్లాస్థాయి 100 మీటర్స్ 200 మీటర్స్ రన్నింగ్ పోటీలకు ఎంపికైన రామాజీపేట్ విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట విద్యార్థులు గుర్రం అలేఖ్య గోల్డ్ మెడల్ 100 మీటర్లు, 200 మీటర్ల పరుగులో సాధించడం జరిగింది. గుర్రం నందిని డిస్కస్ త్రోలో మొదటి బహుమతి సాధించడం జరిగింది. న్యావనంది దీపక్ హై జంప్ ద్వితీయ స్థానం సాధించడం జరిగింది విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

### స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని

## అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ల గంతలు కట్టుకొని నిరసన

ప్రభుత్వ తీరు మారకుంటే బలమైన ఆందోళనలు నిర్వహిస్తాం....ఎస్ ఎఫ్ ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు..... కోరే రమేష్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/హాలియా: నవంబర్:06హాలియా.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హాలియా మండలం కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థులను చదువు కు దూరం చేయడం కోసం కంకణ గట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు ,పారామెడికల్ బీటెక్ ,పీజీ కళాశాల యజమాన్యాలు సమ్మె కళాశాలలో విజిలెన్స్ దాడులు చేస్తున్నారు. తప్ప పేద మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మెంట్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చేతులు రావడంలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రైవేట్ కళాశాలలపై కోపంతో పంతాలకు పట్టింపులకు పోయి ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరపకుండా వారి చర్చలు సఫలం కాకుండా ఉంటే పరీక్షల సమయం దగ్గర పడుతున్న సందర్భంలో విద్యార్థులు సిలబస్ కోల్పోయే ప్రమాదం ఉందని తక్షణమే వారితో చర్చలు జరిపి ప్రభుత్వం ఇస్తానన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సజావుగా కళాశాలలో తెరిచే విధంగా చేయాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలలో జరిగే డిగ్రీ పరీక్షలు సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులను దృష్టిలో ఉంచుకొని పునరాలోచించేసి స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అందరిని కూడగట్టి బలమైన సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాకేష్ అఖిల్ నవీన్ శివ రాజు భరత్ , తదితరులు పాల్గొన్నారు



## కోస్న పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జగిత్యాల జిల్లా నవంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిర్మలపూర్ (పి.డి) గ్రామ రైతు పరస్పర సహకార సంఘం ప్రయివేటు లి.కంపెనీ (మాక్స్) మరియు ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కోస్న పల్లి కాలభైరవుని గుడి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాజా మాజీ సర్పంచ్ కోస్న అన్మంత రెడ్డి అనంతరం ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఎం ఎ సి ఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ శేక్. బాబూమియా, క్యాషియర్ వుస్కెమల్ల లచ్చయ్య, సంస్థ డైరెక్టర్లు, సీఈవో రవి చందు దుబ్బయ్య కమలాకర్ శ్రీను రమేష్ అనిల్ రమణ తిరుపతి శ్రీను శేరెలి తిరుపతిరైతులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏర్పుల రామ లింగయ్య

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్.మున్సిపాలిటీ లక్కారం ఎమ్మెల్యే కార్యాలయంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపి తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు మార్కెట్ వైస్ చైర్మన ఆకుల ఇంద్రసేనా రెడ్డి మునుగోడు ఏన్నికల ఇంచార్జ పబ్బు రాజు గౌడ ఏర్పుల రామలింగయ్య కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ,మండలం పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్ బూతు కన్వీనర్ గంధం ఆంజనేయులు సీనియర్ నాయకులు పరిదం శేఖర్ ,ముదంగుల యాదయ్య చిరుకూరి రంగారెడ్డి పెద్దగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 9న జిల్లా బీసీ సదస్సు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6( ప్రజా గొంతుక):ఈనెల 9వ తేదీన జిల్లా బీసీ సదస్సు కు అన్ని ఏర్పాట్లు పూర్తయి అయినట్లు నిర్వాహకులు బీసీ జేఏసీ, భాహుజన ప్రజా సంఘాలు, అఖిలపక్షం,మైనార్టీ సంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.గద్వాల పట్టణంలోని టీజేఏసీ ఆఫీస్ నల్ల గుంట లో విలేకరుల సమా వేశంలో మాట్లాడిన నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేష న్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి అవి నెరవేర్చడానికి తీసుకోవలసిన చర్యలని తీసుకోక కాలయాపన చేస్తున్న రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసే దిశగా ఆయా జిల్లాల్లో బీసీ ల చైతన్య సదస్సులు జరుగుతున్నాయి ఈ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా జిల్లా స్థాయి బీసీ సదస్సులు పెద్ద ఎత్తున జరపాలని నిర్ణయించి గత వారం రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే ఆయా సంఘాలకు ఆయా కుల సంఘాలకు కార్మిక సంఘాలకు ప్రజా సంఘాలకు సమాహిత్వం చేస్తూ గద్వాలలోని నల్లకుంట వాల్మీకి భవనంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు బీసీ సంక్షేమ సంఘం బిసి ఎస్సీ ఎస్టీ జేఏసీ 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బీసీ ఐక్యవేదిక బీసీ పోరాట వేదిక తదితర అన్ని సంఘాలతో అన్ని ప్రజాసంఘాలతో కలిపి ఈ సదస్సు జరుగుతుందని సదస్సుకు జిల్లాలోని బీసీ నాయకులు పార్టీలకు రాజకీయాలకు అతీతంగా కదిలి రావాలని కలిసి రావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు స్వాతంత్రం సిద్ధించి 70 సంవత్సరాలైనా నేటికీ బీసీల విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ భాగస్వామ్యం లభించలేదని సమాజంలో 60 శాతం ఉన్న బీసీలు వారి ఉద్యోగాలలో రాజకీయాలలో 10 శాతం కూడా మించలేదని ఇప్పటికైనా మేల్కొనకపోతే భవిష్యత్తులో మరింత నష్టపోతామని ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లైనా అమలు చేసేదాకా పోరాటం కొనసాగించాలని వారు పేర్కొన్నారు. పాల్గొన్న నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటరాములు, బిసి సంక్షేమ నాయకులు మధుసూదన్ బాబు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు కే ప్రభాకర్, భాహుజన రాజ్యసమితి నాయకులు ఎం వాల్మీకి ,కే వినోద్ కుమార్ , ఆవాస్ రాష్ట్ర నాయకులు అతికు రహమాన్, మైనార్టీ నాయకులు రహమతుల్లా, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య ,ఉత్తనూరు వెంకన్న ,సామాజిక కార్యకర్త నాగన్న, ఎన్ కిరణ , లాయర్ దామోదరు, యునెస్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 2 కోట్లు నష్టపరిహారం అందించాలి నడికుడ శివ

నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఐటీ పార్క్ భూములపై రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి: నడికూడ శివ (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని ఐటీ పార్క్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.2 కోట్లు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్ టీయూసి కార్మిక శాఖ అధ్యక్షుడు నడికూడ శివ డిమాండ్ చేశారు. కందుకూరు ఆర్డీవో సమక్షంలో జరిగిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ, “రైతుల కష్టార్జిత భూములు ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం తీసుకుంటున్నప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకూడదు. రైతులకు న్యాయమైన పరిహారం అందే వరకు పోరాటం కొనసాగుతుంది” అన్నారు. రైతుల హక్కులను కాపాడడానికి ఐఎన్ టీయూసి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను ఆర్డీవోకు వివరించారు

# విప్లవోద్యమం అంత త్యాగాల అడుగుజాడలే

అమరవీరుల స్వప్నాల సఫల్యం కోసం సమర సంకేతాలవుదాం మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ ప్రజా గొంతుక నవంబర్ 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధికమ్యూనిస్టు ఉద్యమం విప్లవోద్యమం అంతా త్యాగాలా ఆడుగుజాడలే.వెనవేల మంది రక్తతర్పణలతో ఎర్రజెండాను ఎరుపెక్కించారు అని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ ములకలపల్లి మండలములో ఏనుగప్పయ్య నగర్ గ్రామంలో గురువారం జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సభలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ.వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాలలో ప్రజల కోసం,ఈ దేశంలో ప్రజాతంత్ర,సోషలిస్ట్ విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారు.భారతదేశంలో వర్గ పీడన,దోపిడీ,కుల వ్యవస్థ మతాలు,మూఢనమ్మకాలు సాంఘిక,రాజకీయ అసమానతలు,ఆర్థిక అంతరాలు పోవాలని,మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి నిండైన,మైండైన ప్రజాస్వామిక సమాజం రావాలని,సోషలిస్ట్ సమాజం స్థాపించాలనే ఆశయాన్ని వారెంచుకున్నారు.ఆ ఆశయం వెలుగులో వారు యావత్ జీవితాన్ని సమాజ మార్పు కోసం వెచ్చించారు.ప్రజలను కూడగట్టి ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించారు.పార్టీ అరుణ పతాకాన్ని సమర పతకంగా నిలబెట్టారు.ప్రజలను ఉద్యమశీరులుగా తీర్చిదిద్ది,ఎందరో కార్యకర్తలను ఉద్యమకారులుగా, రాజకీయవేత్తలుగా తీర్చిదిద్దింది ముందుకు నడిపించారు.పార్టీని నడిపించారు.నిర్బంధాలను,కుట్ర కేసులను,ప్రభుత్వ,పోలీసు,భూస్వామ్య,పెట్టుబడిదారీ వర్గాలను దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారు.రైతు,కూలీ,కార్మిక,విద్యార్థి,మహిళా,యువజ,మేదో రంగాలలో కృషిచేసి ఎందరినో రాజకీయ సిద్ధాంత శీరులుగా తీర్చిదిద్దారు. వారందరికీ వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిద్దాము. వారి ఉన్నత ఆశయాలను ముందుకు తీసుకుపోదామని శపథం చేద్దాం.వారి రాజకీయ,సిద్ధాంత కృషిని,ఆచరణ శీలతను మరింత మెరుగ్గా,కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకొనీ విప్లవ కృషిని,వారి త్యాగరీతిని ఉన్నతంగా కొనసాగిస్తామని అన్నారు.ప్రాణం ఎంతో విలువైనది.జీవితం అత్యున్నతమైనది.తమ ప్రాణం జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లకారులు సోషలిస్టు ఆశయాన్ని మహెూన్నతంగా భావించారు.వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం నగ్జల్బరి,దాని కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళం,గోదావరి లోయ పోరాటాలలో ఎంతో మంది ఉన్నతమైన త్యాగలు చేసి,ప్రజలకు భూమి,హక్కులు సాధించి పెట్టారు.ప్రజలలో సామాజిక విప్లవ చైతన్యం రగిలించారు.సమరశీలతను సమాజానికి అందించారని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెలకం చలమన్న,కారం వెంకటేష్, శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు,పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు నుపా సరోజిని నాయకులు ఊకే అజయ్,ఓకే నారాయణ,మడకం కోశయ్య,మడివి విజయ్ మరియు మడకం దేవా తదితరులు పాల్గొన్నారు




# ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ కు సన్మానం





నాన్ అక్రిడేషన్ కార్డు ప్రింట్ మీడియా పాత్రికేయుల సన్మానం, ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 6,చిన్నంబావి:చిన్నంబావి మండల కేంద్రంలో ఇటీవల నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సుర్ణ ఆదర్శ్ గౌడ్ ను గురువారం మండల ప్రింట్ మీడియా, ఎలెక్ట్రానిక్ మీడియా, జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. చిన్నంబావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రింట్ మీడియా, ఎలెక్ట్రానిక్ మీడియా, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుర్ణ ఆదర్శ్ గౌడ్, మాట్లాడుతూ మండల అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా అమలవుతాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు. పాత్రికేయులు కొత్త ఎంపీడీఓ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఏపీఓ ధనుంజయ్ రాజ్, రిపోర్టర్లు దేగ శేఖర్, చారకొండ బాబు, ఎస్ శ్రీనివాసులు, తగరం చిన్న కుర్మయ్య, పోతుగంటి విష్ణు, కోళ్ల ఆంజనేయులు, పెరుమాళ్ళ వెంకటేష్, కేతపాగ శివకృష్ణ, దేవని కురుమయ్య, తదితరులు ఉన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి




తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 06)సూర్యాపేట: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని టిఫిటిఎల్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జె, నరసింహారావు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 3 నుంచి ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా,తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేటలో జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ మహర్షి డిగ్రీ కళాశాల వద్ద కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో కలిసి నిరసన కార్యక్రమం గురువారం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయనిగత నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల అనేక కళాశాలలు మూతపడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన8,500 కోట్ల బకాయి ఉందని, అలాగే ప్రస్తు కాంగ్రెస్ ప్రభుత్వం 250 కోట్ల బకాయిలతోమొత్తం 10,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ఈ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం వల్ల ఫార్మసీ, ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్, ఇతర ప్రైవేట్ కళాశాలల్లో పనిచేస్తున్న వేలాది లెక్చరర్లు, నాన్-టీచింగ్ సిబ్బంది సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జీతాలు చెల్లించలేక కళాశాలలు మూతపడటం, ఉపాధ్యాయులు ఇతర పనులు చేసుకునే పరిస్థితి రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రైవేట్ కళాశాలలు మూతపడటం అంటే విద్యా వ్యవస్థ కుప్పకూలిపోవడమే.ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి,ప్రైవేట్ కళాశాలలు, లెక్చరర్లను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ నాయకులు ఉయ్యాల నరసయ్య, మహర్షి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ పల్లె నగేష్, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యాపకులు రాజశేఖర్, పిన్నం రవి, కృష్ణ మూర్తి, నాగలింగం, దేవేందర్, లింగయ్య, మల్లికార్జున్, లక్ష్మణ్, సరేశ్,పి, మల్లికార్జున్,ఎల్, నాగేశ్వరరావు, రోసుబాబు, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



# చదువు అనే ఆయుధాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు అందిస్తే,

-రేపు ఆ పిల్లలు మీ కష్టాన్ని శాశ్వతంగా తొలగిస్తారు” జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6( ప్రజా గొంతుక ): రేపు మా పిల్లలు మీ కష్టాన్ని శాశ్వతంగా తొలగిస్తారు అని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక పర్యవేక్షణ బృందం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం గట్టు మండలంలోని బల్గేరా గ్రామంలో జిల్లా పర్యవేక్షణ అధికారుల బృందం “డ్రాప్ అవుట్ మరియు రీ-ఎన్రోల్మెంట్ డ్రైవ్”లో భాగంగా బడికి వెళ్లని పిల్లలను, మధ్యలో బడి మానివేసి పంట పొలాలకు వెళ్తున్న విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించారు. అధికారులు బడికి వెళ్లని పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ తరువాత వారిని మిట్టదొడ్డి, చాగదోన, మాచర్ల పాఠశాలల్లో చేర్పించి, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు అప్పగించారు.చిన్నారులను వయసుకు మించిన పనులకు తీసుకెళ్లినట్లయితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని అధికారుల బృందం హెచ్చరించింది. పిల్లలను బడి మానిపించి పొలాలలో పనిచ యించడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.“పిల్లలను పొలాల వైపు కాకుండా తరగతి గది వైపు నడిపించండి. మీకు చదువు లేకపోవచ్చు, కానీ మీ బిడ్డకు చదువు అనే అదృష్టాన్ని మీరు ఇవ్వండి. నేటి కష్టం మీది కావచ్చు కానీ రేపటి విజయగాథ మీ బిడ్డది అవుతుంది” అని తల్లిదండ్రులకు ప్రోత్సాహాన్ని నింపారు.అలాగే సంగాపూర్ శివారులో పత్తి చేనులో పనిస్తున్న పిల్లలు, మధ్యలో బడి మానేసిన విద్యార్థులను గుర్తించి వారికి కూడా కౌన్సిలింగ్ ఇచ్చి ప్రతిరోజు స్కూల్‌కు హాజరవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గట్టు ఎంపీడిఓ చెన్నయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిపిఓ రవి మరియు ప్రభుత్వ అధికారుల బృందం పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం సిహెచ్ యాదయ్య

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సామిడి గోపాల్ రెడ్డి,సిహెచ్ యాదయ్య ,మల్లేష్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి గూడ డివిజన్ లో పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి దేప భాస్కర్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు ,సామిడి గోపాల్ రెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మల్లేష్ యాదవ్ప్రచారలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి ,సామిడి గోపాల్ రెడ్డి,సిహెచ్ యాదయ్య ,మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటేయాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కుల మత వర్గాలకు అతీతంగా కాంగ్రెస్

# రేవంత్ వ్యాఖ్యలపై సీనియర్ నాయకుడు సూరెడ్డి కృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు.




మైనారిటీల సంక్షేమానికి బిఆర్ఎస్ పాలనే నిదర్శనం ౹ కేసీఆర్ పథకాలను గుర్తుచేసిన సూరెడ్డి కృష్ణారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:)మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ లేకపోతే ముస్లింలు లేరు అంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్య యావత్ ముస్లిం సమాజాన్ని అవమానించే విధంగా ఉందని ఆయన అన్నారు.మైనారిటీల సంక్షేమానికి గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలననే నిదర్శనమని తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో మైనారిటీ సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు.ముఖ్యంగా రంజాన్ వేడుకలకు ప్రభుత్వ మద్దతు,మైనారిటీ పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం,హజ్ కమిటీ ఏర్పాటు,ఉర్దూ భాషా పరిరక్షణ,విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు,ఇమామ్%-%మౌజమ్‌లకు నెలవారీ భృతి,ముస్లింలకు 12% రిజర్వేషన్ల తీర్మానం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు.స్వయంగా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మై స్టేట్,మై కేసీఆర్,మై గవర్నమెంట్ అని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ,బిఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీ పక్షపాత పాలనకు ప్రతీకగా నిలిచిందని తెలిపారు.ప్రజల ముందుకు అబద్ధపు హామీలతో వచ్చేవారిని కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరిస్తూ,నిజమైన అభివృద్ధి ప్రజలే గుర్తిస్తారని సూరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం07నవంబర్2025



# మాదాసి కురువ కుటుంబాలకు

## ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలి

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, నవంబర్ 06:చిన్నంబావి మండలంలోని తాసిల్దార్ శ్రీనివాస్,కు వినతి పాత్రని అందజేయడం. ఈ సందర్భంగా మాదాసు కురువ మండల అధ్యక్షుడు గోపాల మల్లికార్జున్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా మాదాసి కురువలకు ఇవ్వాల్సిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను అర్హులైన వారికి ఇవ్వడంలో అధికారులు జాప్యం తగదు అన్నారు. మాదాసి కురువలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాల ఆదేశాలున్నప్పటికీ మండలంలోని క్షేత్రస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి అర్హులైన వారికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్షరజ్ఞానం లేక అడవులలో రాత్రింబవళ్లు గొర్రెల కాపరులుగా ఉంటూ పొట్ట జీవనం మూసుకుంటూ బతుకుతున్న మాదాసి కురువలే అధికంగా ఉన్నారన్నారు. చదువు లేని కారణంగా ఎన్నో కుటుంబాలలో బాల్య వివాహాలను చేస్తూ బలి పశువులవుతున్న కుటుంబాలు మా జాతికి చెందిన వారే అధికంగా ఉన్నారన్నారు. ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వలేని పక్షాన జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వారి సమస్యలపై తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని సమర్పించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ మండల అధ్యక్షులు గోపాల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు ఆకుల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ సదర్ కార్యక్రమంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి యాదవ సోదరులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సదర్ సమ్మేళనం అట్టహాసంగా మల్లాపూర్ డివిజన్ లొ నీ యాదవ ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్తీక పౌర్ణమి సందర్భంగా యాదవ సోదరులు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనంలో పాల్గొని యాదవ సోదరులందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అనంతరం నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్తీక మాసం పురస్కరించుకొని లక్ష దీపోత్సవాలు, కోటి దీపోత్సవాలు నిర్వహించడం అనేది జరుగుతూ ఉంటుంది.అలాగే మీ కుటుంబాలలో కాంతులు విరుజిమ్మతో మీ కుటుంబాలు మరింత ఉన్నతికి వెలుగులోకి రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఇలాగే మన మల్లాపూర్ డివిజన్లో యాదవ సోదరులు మరింత ఉత్సాహంగా ప్రతి సంవత్సరం సదర్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని అన్నారు.ఇంక ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగినది



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం- టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:)జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌ని గెలిపే లక్ష్యంగా సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ పాల్గొన్నారు.ఆయనతో పాటు ఏఎంసీ వైస్ చైర్మన్ చి.యాదయ్య,గోపాల్ రెడ్డి,స్వామి నాయక్,బాలకృష్ణ,రాకేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని దేప భాస్కర్ పిలుపునిచ్చారు



# పట్టణ సామిల్ అండ్ టింబర్ డిపో అధ్యక్షులుగా పర్వతం సైదాచారి

ప్రధాన కార్యదర్శిగా కల్లూరి మురలీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 06)సూర్యాపేట: సూర్యాపేట పట్టణ సామిల్ అండ్ టింబర్ డిపో అసోసియేషన్ అధ్యక్షులు గా పర్వతం సైదాచారి, ప్రధానకార్యదర్శి గా కల్లూరి మురళి కృష్ణ, కోశాధికారి గా బహురోజుఉపేంద్రా చారి ని సూర్యాపేట సామిల్ టింబర్ డిపో జిల్లా అధ్యక్షులు తౌడొజు సలేంద్రా చారి అధ్యక్షతన జిల్లా కేంద్రంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొల్లపల్లి అనిల్ , గుడిపాటి కిరణ్ కుమార్ , జిల్లా ప్రధానకార్యదర్శి చెన్నమల్లు నరసింహ చారి, జిల్లా ఉపాధ్యక్షులు కటకం ఉప్పలయ్య తౌడొజు ఉపేంద్రా చారి , పర్వతం నాగచారి ,ముత్యాల వెంకటాచారి,తుంగతుర్తి ఉపేంద్రా చారి ,తౌడొజు రవీంద్రా చారి , శ్రీరామోజు శ్రీనివాస చారి , జంపాల సందీప్ ,బింగి రాజు , తుంగతుర్తి శ్రీనివాస చారి, రామబ్రహ్మం చారి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరళ మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంకట్ రెడ్డి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) శ్రీ శ్రీ సరళ మైసమ్మ తల్లి ఆలయంలో లోక కల్యాణం కోసం,అల్లపురం గ్రామం మరియు చౌటుప్పల్ మండలం ప్రజల శ్రేయస్సు కోసం ప్రజలందరూసుఖసంతోషాలతో ఉండాలని పౌర్ణమి రోజు సందర్భంగా చండీ యాగం నిర్వహించారు ఈ చండీ యాగం లో పాల్గొన చౌటుప్పల్ మండలం నాయకులు అర్ధ వెంకట్ రెడ్డి పల్లవి దంపతులు మరియు వారితో పాటుముత్యాల నర్సిరెడ్డి దంపతులు,అర్ధ అనంత రెడ్డి దంపతులు, పక్కిరూ అశోక్ రెడ్డి దంపతులు,పక్కిరూ శ్రీకాంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగాయి.



# అకాల వర్షాలతో రైతుల పంట నష్టం రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలన్న రైతు చేపంగి జగన్.



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నాయని రైతు చేపంగి జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షాలకు రైతుల పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గుర్తించి,నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవాలని కోరుతూ,రైతు మన దేశానికి అడ్డుగోడ.అకాల వర్షాలు,ప్రకృతి విపత్తుల వల్ల రైతు బీదరికంలో మునిగిపోకుండా ప్రభుత్వం తక్షణ సాయం అందించాలి,అని జగన్ అన్నారు.మంగళవారం భారీ వర్షం కారణంగా పెద్దకుంట చెరువు సమీపంలోని పంట పొలాలు నీటమునిగిపోయాయని,వరి,పత్తి,మొక్కజొన్న ,కూరగాయలు మరియు ఇతర పంటలు పాడైపోయాయని తెలిపారు.మండల అధికారులు, గ్రామ పెద్దలు కలిసి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# గోగన్ వేదార్త్ పుట్టినరోజు సందర్బంగావిద్యార్థులందరికి పెన్నులు, పెన్సిల్స్ వితరణ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ మరియు ఉమ్మడి ఖమ్మం (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం )జిల్లాల చార్మినార్ న్యూస్ బ్యూరో ఇంచార్జ్ చల్లగుండ్ల సతీష్ చల్లగుండ్ల మనీషా దంపతుల.ద్వితీయ కుమారుడు గోగన్ వేదార్త్ పుట్టినరోజు సందర్భంగా గోగన్ తాను చదువుతున్న ఎంపియుపిఎస్,రేగుంట స్కూల్ నందు విద్యార్థులందరికి పెన్నులు, పెన్సిల్స్,చాక్లేట్లు,స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది.ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ రాంబాబు మాట్లాడుతూ సతీష్ తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా ప్రతీ సంవత్సరం ఇలా ఎదో ఒక ప్రభుత్వ బడిలో విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంచడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలలో మంచి ప్రవర్తన ఏర్పడుతుందని తెలియజేశారు.పద్మావతి మేడం విద్యార్థులందరిచేత పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రతీ పుట్టినరోజు నాడు ఒక మొక్క నాటలని, ఒక మంచి పనిని ఎంచుకోని సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాక రాంబాబు,వినయ్,సావిత్రి,పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోటి పాత్రికేయ మిత్రులు, స్నేహితులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.




# శ్రీరాములపల్లి గ్రామంలో సైబర్ నేరాల పైన అవగాహన సదస్సు

జగిత్యాల జిల్లా నవంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరుగు పలు విధాల గురించి తెలియజేస్తూ, సైబర్ క్రైమ్ అయిన తర్వాత తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలను, సూచనలను తెలియజేశారు. ఇటీవల కాలంలో క్రిప్టో కరెన్సీ, ఆన్లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్, ఆన్లైన్ గేమింగ్,యాప్స్ ఫైల్స్ ఫేక్ ఇన్సూరెన్స్, పార్ట్ టైం జాబ్స్, డీప్ ఫేక్ ఫొటోస్ అంటూ పలు విధాలుగా జరిగే సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తగిన జాగ్రత్తలు మరియు సూచనలు తెలియజేశారు. ఒకవేళ సైబర్ నేరం జరిగినట్లయితే 1930 కు ఫోన్ చేసి గాని, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైమ్. జీవో వి. ఇన్ లో గాని, పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలియజేశారు. ఇట్టి అవగాహన సదస్సు కు శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది గ్రామస్తులు, మరియు పోలీస్ సిబ్బంది హాజరైనారు.



# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం దెందుకూరు గ్రామ ఎస్ సి కాలనీకి చెందిన గొల్లమందల నిఖిల్ వయస్సు (32)

గత 12 సంవత్సరాల నుంచి నిమోనియా వ్యాధితో బాధపడుతున్నాడు ఎన్నో హాస్పటల్స్ లో చూపించినా కానీ ఏ ప్రయోజనం లేకుండా పోయింది హైదరాబాదులోనే ఎనిమిది ఆపరేషన్లు చేపించాము అయినా రికవరీ కాలేదు ఇప్పుడు ఆ న్యుమోనియా మెదడు కు పాకి న్యూరో సర్జరీ చేయాలని డాక్టర్లు అంటున్నారు.రోజు పనికి పోతే కానీ గడవలేని పరిస్థితి మాది.

పరిస్థితి కొంచెం సీరియస్ గా ఉన్నది గత నాలుగు రోజుల నుంచి నా కొడుకు చాలా ఇబ్బంది పడుతున్నాడు మాకు హాస్పిటల్లో చూపిచ్చుకునే స్తోమత లేదు పెద్ద మనసు చేసుకొని దయార్ద్ర హృదయం తో నా కొడుకుకి మీకు తోచినంత సహాయం చేయగలరని కోరుకుంటున్నాను.

ఫోన్ పే గూగుల్ పే -9951894414
గొల్లమందల నిఖిల్

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







# బ్రిడ్జి కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం ఇల్లూరు గ్రామంలో ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతాల మధ్య ఉన్న ఇల్లూరు వాగు బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తి కావటం వల్ల డైవర్షన్ రోడ్డుని నామమాత్రంగా వేశారు. ఆ డైవర్షన్ రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయి గుంటలు పడి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. కొంతమంది దాతలు నాలుగు ట్రక్కులు మట్టి పోయించారు. ప్రభుత్వ అధికారులకు బ్రిడ్జి కాంట్రాక్టర్కు ప్రజలంటే ఇంత నిర్లక్ష్యమా? రైతులను ప్రజలను ప్రయాణికులను ఎందుకింత ఇబ్బందులు పాలు చేస్తున్నారు అని ఆంధ్ర కోణతమాత్మకూర్ ఇల్లూరు గ్రామానికి చెందిన ప్రజలు ప్రయాణికులు అధికారుల కాంట్రాక్టర్ ల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కార్వాన్ ఎమ్మెల్యేను కలిసిన షేక్ ఆలీ.



ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా శాలువతో సత్కారం. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 06: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన మైనార్టీ జిల్లా యువ నాయకులు షేక్ అలీ, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహీనుద్దిన్ పుట్టినరోజు సందర్భంగా వారి స్వగృహంలో మర్యాదగా పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికై కృషి చేయాలని చర్చించడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది. షేక్ అలీ జన్మదిన వేడుకలు నవంబర్ 20న జన్మదిన వేడుకలకు తప్పకుండా హాజరవుతానని కార్వాన్ ఎమ్మెల్యే తెలిపారు.



# ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

జగిత్యాల జిల్లా నవంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బిబి రాజుపల్లిగ్రామ శివారులో గల ఎస్ఆర్ఎస్పీ కెనాల్లో గురువారం రోజు గుర్తు తెలియని ఆడ మనిషి మృతదేహం కొట్టుకొచ్చింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి శవాన్ని కెనాల్ నుండి బయటకు తీసి పరిశీలించారు. మృతురాలు చామన చాయ రంగు కలిగి, వయసు 35-40 సంవత్సరాల వరకు ఉంటుందని, ఎత్తు సుమారు 5'.3" కలదని, ఆమె ఎరుపు రంగు జాకెట్, పసుపు రంగు లంగా ధరించి ఉన్నదని తెలిపారు. మృతురాలి వివరాలు తెలిసినవారు ధర్మపురి సీఐ 8712656817, గొల్లపల్లి ఎస్సై 8712656826 సంప్రదించాలని తెలిపారు.



# విప్లవ ఉద్యమం లో అమరులకు మరణం లేదు

భారత దేశా విముక్తి కి ప్రజాపంథా పోరాటాలే మార్గంప్రజా గొంతుక నవంబర్ 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలో కామ్రేడ్ కిన్నెర ఎల్లక్క స్థూపం వద్ద ఘనంగా అమరవీరుల వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ములకలపల్లి మండలం,కమలాపురం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు నకిరకంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.భూమి,భుక్తి,విముక్తి పోరాటం లో వీర మరణం పొందిన అమరులకు మరణం లేదని,విప్లవ ఉద్యమం లో వారు జీవించి ఉంటారని,దున్నే వానికి భూములు కావాలని,దోపిడీ,రాపిడి, పీడన,అణిచివేత లేని,స్వేచ్ఛ గా బతికే సమాజం కావాలని,అందరికి సమాన అవకాశాలు ఉండే నూతన సమాజం నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు ఇచ్చారాని,పిడిత ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చారాని,వారి ఆశయాలు సాధించడానికి ప్రజాపంథా పోరాటాలే మార్గం అని,ప్రపంచ దేశాలలో సామ్రాజ్య పెట్టుబడి విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు వస్తున్నాయి అని,భారతదేశంలో కూడా పెద్ద ఎత్తున్న తిరుగుబాటు వస్తున్నాయి అని,పాలక ప్రభుత్వాలు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయి కానీ సమస్య పరిష్కారం చేయడం లేదని,ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసి ఉద్యమాలని ఆపలేరు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా సంఘాలనాయకులు మడివి నాగులు గుజ్జుల శ్రీను,గుజ్జుల పాపయ్య,బైటి భద్రయ్య,చవళ్ళ శివ,బండారు నరేందర్,మడకం ఆది మరియు ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులు మద్దతు ధరను వినియోగించుకోవాలి %-% పీఏసీఎస్ చైర్మన్ పాళెం సుదర్శన్ గౌడ్బాదేపల్లి, నవంబర్ 06(ప్రజా గొంతుక):పీఏసీఎస్ బాదేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ పాళెం సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ రైతులు నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. రైతులు ఆరుద్ర చెమటతో పండించిన వరి ధాన్యాన్ని మధ్యవర్తులు, దళారుల చేతుల్లో విక్రయించకుండా సర్కారు ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఎటువంటి దళారి మోసాలకు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, జడ్చర్ల మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలతా నర్సింహులు, జడ్చర్ల మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జనార్దన్ రెడ్డి, కాట్రపల్లి లక్ష్మయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బీ. సుదాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, వ్యవసాయ అధికారి గోపినాథ్, పీఏసీఎస్ పర్యవేక్షణ అధికారి ముద్దిన్ సాదతలి, సయ్యద్ మినాజుద్దీన్, యాదగిరి పాల్గొన్నారు.అలాగే పీఏసీఎస్ డైరెక్టర్లు జీవన్ గుండప్ప, పి. చంద్రయ్య, డి. కృష్ణయ్య, అంజిబాబు, అల్లాపురం నర్సింహమ్మా రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు నారాయణ రెడ్డి, ఖాజా అలిమొద్దీన్, లక్ష్మన్, వన్నం కృష్ణయ్య, యాదయ్య, సునిల్, గిరి ప్రసాద్, అనుప కృష్ణయ్య, రెడ్ ఆనంద్ స్థానిక వరి %డ% మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు.



# గిరిజన తండాలో పబ్బ మహేష్ గుప్త ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 06: మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని తూక్య తాండలో గ్రామపంచాయతీ టిక్యా దేవమ్మగూడెం కోలా హీరాలల్ (మోతిలాల్ ) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో లకావత్ రాజేందర్, కోలా పూల్ సింగ్, కోలా ప్రకాష్, కోలా నర్సింగ్, లచ్చిరాం, జగన్, లుసావత్ విట్టల్, కోలా రవీందర్, ప్రతాప్, శ్రీను, కాట్రోత్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 60% రిజర్వేషన్ లు కల్పించాలి

బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మౌన దీక్షలో వక్తలుప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 06)సూర్యాపేట:రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో అంత రిజర్వేషన్



సాధించుకునే వరకు బీసీల ఉద్యమం ఆగదని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై, వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ లు అన్నారు. గురువారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చలమల్ల నరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మౌన దీక్షలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో అంతే స్థాయిలో సీట్లు కేటాయించాలని ఓట్లు బీసీల వైతే రాజ్యాధికారం అగ్రవర్ణాలకు అవుతుందన్నారు. బీసీ జనాభా గత పది సంవత్సరాలలో గణనీయంగా పెరిగిందని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన జనాభా లెక్కల్లో పది శాతం తగ్గించి చూపించిందన్నారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాదని రాష్ట్రంలో 60% ఉన్న బీసీలకు 60% రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మండల కమిషన్ కోసం మనమంతా ఎలా ఉద్యమించామో అలాగే రిజర్వేషన్లు సాధించుకునేందుకు అంతకంటే ఎక్కువ చైతన్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరు ఏ జెండా పట్టుకున్న బీసీలమంతా ఒక్కటేనని అన్ని రంగాల్లో బిసి జనాభా ఎంత ఉందో అంత శాతం రిజర్వేషన్ సాధించుకునేందుకు ఉద్యమిస్తామని అన్నారు. విద్యా ఉపాధి రాజకీయ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు బైరు వెంకన్న గౌడ్, అప్పం శ్రీనివాస్ రావు, నల్లగుంట్ల అయోధ్య,సిపిఎం జిల్లా నాయకులు మట్టిపల్లిసైదులు, ఆకుల లవకుశ, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, దంతాల రాంబాబు, నరేందర్, కోన మల్లయ్య, తప్పెట్ల శ్రీరాములు, నిద్ర సంపత్, నారబోయిన కిరణ్, ఆయా కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### 7వ తేదీన.వందేమాతర గేయం సామూహిక

# గీతాలాపన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల కలెక్టరేట్ గురువారం వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు,పేర్కొన్నారు ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు

### పశు వైద్య శిబిరాలను సందర్శించిన - పశుసంవర్ధక

# శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బోడెపూడి శ్రీనివాసరావు



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలో జాలిముడి, ఇల్లెందులపాడు గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ వైద్య శిబిరాలలో పశువులకు టీకాలు వేసినారుజిల్లా పశు వైద్య శిబిరాలను తనిఖీ నిమిత్తం జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బోడెపూడి శ్రీనివాస రావు మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉమా కుమారి ఆధ్వర్యంలో సందర్శించి శిబిరాల నిర్వహణ రైతులు నుండి పశువులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి చెందినారు మరియు పశు వైద్య సిబ్బందికి శాస్త్రీయ పద్ధతిలో శిబిర నిర్వహణ గురించి పలు సూచనలు తెలియజేస్తూ ప్రతి పశువుకి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు మండలంలో ఇప్పటికి 90% గ్రామాలలో టీకాలు పూర్తి చేసినారని మిగితా గ్రామాలలో కూడా షెడ్యూల్ ప్రకారం శిబిరాలను నిర్వహించాలని ఆదేశించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం07నవంబర్2025



## జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన తప్పదని హెచ్చరిక టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గం.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:)శంకర్‌పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్‌లో రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ ఆధ్వర్యంలో జరిగిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలు,వాటి పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం,జాప్యంపై విస్తృతంగా చర్చించారు.ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం పట్ల సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపినప్పుడు గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు చేసినట్లు గుర్తుచేసింది.ఇంటి స్థలాలు,ఆరోగ్య పథకం,అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలను త్వరితగతిన పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వం ను డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై సానుకూలంగా ఉందన్నారు.ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.ఫిబ్రవరి మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఐజేయు జాతీయ ప్లీనరీ విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయని తెలిపారు.జనవరిలో రాష్ట్రంలోని హైదరాబాద్,వరంగల్,కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు సమావేశం నిర్ణయించింది.ఇటీవల అకాల మరణం చెందిన 16 మంది జర్నలిస్టులకు నివాళి అర్పిస్తూ,మౌనం పాటించింది.సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపింది.

## జల్పల్లిలో వ్యక్తి అదృశ్యం పోలీసుల గాలింపు



(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:)బాలాపూర్ మండలం జల్పల్లి గ్రామానికి చెందిన గుజ్జరోలు అశోక్ (36) అనే వ్యక్తి గురువారం నుండి కనిపించడంలేదని ఆయన భార్య గుజ్జరోలు అర్చన (32) ఫిర్యాదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం %-% నవంబర్ 5వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో అశోక్ తన ఆటోలో మొబైల్ ఫోన్ ఉంచి దుర్గానగర్‌లో టీ తాగడానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి మొబైల్ కనిపించలేదని తెలిసింది.ఆ విషయం తర్వాత ఇంటికి వచ్చి మద్యం సేవించి మధ్యాహ్నం భోజనం చేసి నిద్రపోయాడు.సాయంత్రం 6 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఎక్కడా కనపడలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు.అదృశ్యమైన వ్యక్తి వివరాలు:తెల్లగా,ఎత్తు 5.4 అడుగులు,తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలడు.ఇంటి నుండి బయలుదేరినప్పుడు తెలుపు రంగు షర్ట్, నీలం రంగు ట్రాక్ ప్యాంట్ ధరించి ఉన్నాడు.పోలీసులు కేసు నమోదు చేసి గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.



## బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి 50 కుర్చీలు ప్రధానం

శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 06 (ప్రజాగొంతుక) : కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏరియా ఆసుపత్రిలో గురువారం బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో 50 కుర్చీలు ఆసుపత్రి సూపరిండెంట్ చంద్ర కృష్ణకి సన్నీ యాదవ్, నాగరాజు యాదవ్ లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్ యాదవ్, రాజమోహన్ రావు, కృష్ణ యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ సంస్థ ఆధ్వర్యంలో వలస ఆదివాసీ 50 కుటుంబాలకు సోలార్ లాంప్స్ పంపిణి

భద్రాద్రికొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం పద్మాపురం.ప్రజా గొంతుకు న్యూస్, నవంబర్/6 కరకగూడెం మండలం పద్మాపురం. పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న నీలాద్రిపేట గ్రామంలో 50 వలస ఆదివాసి కుటుంబాలకు, ఆధార్ సంస్థ వ్యవస్థాపకుడు తోలెం రమేష్ 50 సోలార్ లాంప్స్ పంపిణి చేశారు. తోలెం రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేదు. వర్షాలు పడుతున్న ఈ కాలంలో, రాత్రి సమయంలో ఇంటిలో వెలుతురు లేక పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో విద్యార్థులు చదువుకోలేక, పెద్దలు రాత్రి పనులు చేసుకోలేక, భయంతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యను గుర్తించి సోలార్ లాంప్స్ 50 కుటుంబాలకు అందజేశారు. రాత్రి సమయంలో వెలుగు, భద్రత, కలుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో రామన్ శక్తి ఫౌండేషన్ ప్రతినిధులు నవ్యోదయ, హేమ, దినేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రామ స్వామి, అంగన్వాడీ టీచర్, స్వర్ణలత, ఆధార్ సంస్థ వాలంటీర్ ఈ సం రాజబాబు, గ్రామ పెద్దలు,మాడరామ్, పిరోజ్ కుమార్, దేవయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సందర్శించిన - పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బోడెపూడి శ్రీనివాసరావు



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలో జాలిముడి, ఇల్లెందులపాడు గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ వైద్య శిబిరాలలో పశువులకు టీకాలు వేసినారుజిల్లా పశు వైద్య శిబిరాలను తనిఖీ నిమిత్తం జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బోడెపూడి శ్రీనివాస రావు మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉమా కుమారి ఆధ్వర్యంలో సందర్శించి శిబిరాల నిర్వహణ రైతులు నుండి పశువులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి చెందినారు మరియు పశు వైద్య సిబ్బందికి శాస్త్రీయ పద్ధతిలో శిబిర నిర్వహణ గురించి పలు సూచనలు తెలియజేస్తూ ప్రతి పశువుకి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు మండలంలో ఇప్పటికి 90% గ్రామాలలో టీకాలు పూర్తి చేసినారని మిగితా గ్రామాలలో కూడా షెడ్యూల్ ప్రకారం శిబిరాలను నిర్వహించాలని ఆదేశించారు

## బీఎస్పీ బలోపేతానికి సహకరించాలి



జనకల్యాణ్ దివాస్ ప్రారంభం- తగరం సుభాష్ చంద్రబోస్చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) బీఎస్పీ పార్టీ బలోపేతానికి ఆర్థికంగా సహకారం అందించాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ కోరారు.మునుగోడు నియోజకవర్గంలో జనకల్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామంలో గురువారం ప్రారంభించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని బహుజన ఉద్యోగుల వద్ద విరాళాలను సేకరించారు. అదేవిధంగా గ్రామస్తుల నుంచి విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా తగరం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ జనకల్యాణ్ దివాస్ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలు పార్టీ బలోపేదానికి తన వంతుగా కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. 2026, జనవరి 15వ తేదీ వరకు జనకల్యాణ్ దివాస్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి కత్తుల పరమేష్,నియోజకవర్గం కోశాధికారి మాధ రమేష్, చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు గడ్డమీది బాబు, లింగస్వామి, కోలుకుల పల్లి వెంకటేష్ బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ స్థాయి నాయకులు నరసింహ, తరుణ్, సాయితేజ, కోలుకులపల్లి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్‌విటల్‌ట్రస్ట్‌ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:)శంకర్పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామ రెవెన్యూ గల్ల ఓ ఫామ్ హౌస్‌లో సి.ఎస్. విటల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది.ఈ టోర్నమెంట్ నవంబర్ 8,9 తేదీలలో జరగనుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎలవర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కు ప్రధాన అతిథులుగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి,మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జె.డి.లక్ష్మీనారాయణ,మరియు రిటైర్డ్ నేవీ అధికారి సంజీవ్ గుప్తా హాజరవుతున్నారని చెప్పారు.టోర్నమెంట్‌ను కృష్ణప్రియ కందరవల్లి ప్రారంభించనున్నారు.పురుషుల విభాగంలో మొదటి బహుమతి రూ.1లక్ష,రెండో బహుమతి రూ.50 వేలుగా నిర్ణయించగా,మహిళల విభాగంలో మొదటి బహుమతి రూ.25 వేలూ, రెండో బహుమతి రూ.10 వేలుగా ప్రకటించారు.ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ ప్రభుత్వం,సౌత్ సెంట్రల్ రైల్వే,జీఎస్టీ వైజాగ్,జీఎస్టీ చెన్నై,జీఎస్టీ ముంబై,ఆర్మీ ఏఎస్‌సి,రెడ్ ఆర్మీ, గ్రీన్ ఆర్మీ,తమిళనాడు టైగర్స్ జట్లు పాల్గొననున్నాయి.మహిళల విభాగంలో సౌత్ సెంట్రల్ రైల్వే, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ, సేవా, ఎస్ఆర్ఎం జట్లు పోటీ పడనున్నాయి..

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ని జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించాలి. “టిపిసిసి సెక్రెటరీ,తాజా మాజీ జడ్పిటిసి మద్దూరు గిరి కొండల్ రెడ్డి.”

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:06::మద్దూరు,న్యూస్:: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అనివార్యమని, అన్ని విధాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని నవీన్ యాదవ్ గెలుపు ఎవరు ఆపలేరనీ టి.పి.సి.సి సెక్రెటరీ తాజా మాజీ జెడ్.పి.టి.సి మద్దూరు గిరి కొండల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని దర్శించుకుని, లడ్డు ప్రసాదాన్ని “కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాదవ ముద్దు బిడ్డ వల్లాల నవీన్ యాదవ్” కి అందజేశారు, కొమురవెల్లి మల్లన్న స్వామి వారి ఆశిసులతో విజయం సాధించాలని దీవించి, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, మద్దూరు మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి, ప్రజా ప్రాంగణాలు, వీధులు, వాడ వాడ తిరుగుతూ ప్రజలతో మమేకమై ఆయన పర్యటించారు. స్థానిక ప్రజలను కలిసి, కాంగ్రెస్ పార్టీ గెలుపు జూబ్లీహిల్స్ కు అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజా ప్రభుత్వం. ప్రజా పాలన. మన కాంగ్రెస్ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు సాగుతోందన్నారు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం మాత్రం నెలల వ్యవధిలోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సుమారు రూ.140 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలవుతున్నాయని అన్నారు “గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోగా, ఉన్న రేషన్ కార్డులను తొలగించి పేద ప్రజల కడుపు కొట్టింది. ప్రజా ప్రభుత్వం మాత్రం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేసి కడుపునిండా అన్నం తినేందుకు సన్న బియ్యాన్ని అందిస్తున్నదనీ మరోవైపు ఉచితంగా 200 యూనిట్లు కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, వంట గ్యాస్ సబ్సిడీ, యువతకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నది” కాంగ్రెస్ పార్టీ అని ఆయన వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అత్యధిక మెజారిటీ అందించాల్సిన బాధ్యత ఇక్కడి ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడి మీద ఉందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సమస్యలను వినేందుకు కూడా సమయం ఇచ్చేది కాదని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా ప్రభుత్వమని. కష్టాలను, నష్టాలను చెప్పుకునే పేదలకు అవకాశం ఇస్తున్నదని గిరి కొండల్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్.పి.టి.సి కొమ్ము నర్సింగరావు, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ మరియు మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





## జూబ్లీహిల్స్ లో విస్తృత ప్రచారం చేస్తున్న లింగాల కమల్ రాజు.

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ ఖమ్మం మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో షేక్ పేటలో పర్యటిస్తూ బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కెసిఆర్ కేటీఆర్ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గోపీనాథ్ చేసిన సేవలను అందరికీ వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన అభ్యర్థించినారు.ఈ కార్యక్రమంలో మధిర టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాజీ కౌన్సిలర్ వైవి అప్పారావు యూత్ అధ్యక్షుడు కోన నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన సిబ్బందికి రక్త పరీక్షలు-





డా. పృథ్వీ రాజ్ నాయక్ ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు డిప్యూటీ డి ఎమ్ %ఁ% హెచ్ ఓ డాక్టర్ బి చంద్ నాయక్ సూచనల మేరకు మండల పరిధిలో పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ రాంమోహన్ నాయక్ డాక్టర్ వీరబాబు (పీహెచ్ సీ మాటూరు పేట)ఆధ్వర్యంలో పీహెచ్ సీ పరిధిలోని ప్రతి స్కూల్ లో మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఉచితంగా అన్ని రక్తపరీక్షలు చేస్తున్నారు.ఈ పరీక్షల్లో కిడ్నీ పనితీరు టెస్ట్ లివర్ ఫంక్షన్ టెస్ట్ టైఫాయిడ్ టెస్ట్ సీబీ పి టెస్టులు నిర్వహించి టీ హబ్ కు పంపుతున్నారు. అదే విధంగా ఈరోజు రేపు మండలంలో వున్న అన్ని స్కూల్ కుక్ లకు పర్సర్ లకు ఈ టెస్ట్ లు మాటూరు పేట దెందుకూరులో చేస్తారని డాక్టర్ పృథ్వీ వివరించినారు.ఈ కార్యక్రమంనకు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ రావు ఆయా స్కూల్ హెచ్ ఎమ్ లు పూర్తి గా సహకరిస్తున్నారని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ర్ వి వెంకటేశ్వర్లు హెచ్ఎస్ లంకా కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్...



చాలా రోజులుగా వృధాగా పోతున్న త్రాగునీరు-నిర్లక్ష్యంగా సంబంధిత అధికారులు ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల దగ్గరలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవడంతో త్రాగునీరు వృధాగా పోతున్నాయి.. గతంలో కూడా ఈ ప్రాంతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవడంతో సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా మరమ్మత్తులను నిర్వహించి చేతులు దులుపుకున్నారు.. అక్కడ విద్యుత్ స్తంభం ఉండడంతో మరింత ప్రమాదకరంగా పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. అసలే రాయపట్నం గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్ ఇరువైపులా దారుణమైన పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిషన్ భగీరథ పైపు వల్ల వృధాగా పోతున్న నీటితో సమస్య ఎక్కువగా ఉందని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులను నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సైబర్ నేరాలు,మాదక ద్రవ్యాలపై సింగరేణిఉద్యోగులకు అవగాహన




కొత్తగూడెం ఏరియాలో ప్రత్యేక సదస్సు ప్రజా గొంతుక న్యూస్ , నవంబర్ 6 /కొత్తగూడెం:దేశంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలు, యువతను పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాల నియంత్రణపై ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు గురువారం (06.11.2025) ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అనుమతితో, జీఎం కార్యాలయ సిబ్బంది మరియు అధికారుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ బి. అశోక్ కుమార్ కీలక అంశాలను వెల్లడించారు.డీఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో సైబర్ నేరాల కేసులు విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. సంఖ్య పెరుగుదల: 2022లో 10.29 లక్షలుగా ఉన్న సైబర్ నేరాల ఘటనలు 2024లో 22.68 లక్షలకు చేరుకున్నాయని వెల్లడించారు. 'నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్'లో నమోదైన ఆర్థిక మోసాల ద్వారా బాధితులు ?36.45 లక్షలు నష్టపోయినట్లు తెలిపారు.:ఈ నేరాల నివారణకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన "ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (%×4జ%)" కృషి చేస్తోందని, ఇందులో భాగంగా 24,600 మంది పోలీసు సిబ్బందికి శిక్షణ ఇచ్చారని, అలాగే 3,962 స్కైప్ ఐడీలు, 83,668 వాట్సాప్ ఖాతాలు నిలిపివేయబడ్డాయని వివరించారు. సైబర్ మోసాలపై ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు 1930 సహాయ వాణి (హెల్ప్‌లైన్) అందుబాటులో ఉందని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై కఠిన చర్యలుమత్తు పదార్థాల నియంత్రణపై మాట్లాడిన డీఎస్పీ, ఈ విషయం మారుమూల ప్రాంతాల వరకు విస్తరించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఈ సంవత్సరం (2025) ఇప్పటివరకు 88 కేసుల్లో ?5.79 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకోగా, 107 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇది గత ఏడాదితో పోలిస్తే 59% అధికం అని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ నేరాల నివారణకు ఎన్సీబీతో పాటు ఇతర సంస్థలతో కలిసి రైళ్లలో తనిఖీలను కఠినతరం చేశామని తెలిపారు. మాదక ద్రవ్యాల వాడకం యువత ఆరోగ్యాన్ని, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు. అనుసంధానాలు (ఆన్‌లైన్ లింకులు), కాల్స్‌కు స్పందించకూడదని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు లేదా 1930 సహాయ వాణికి సమాచారం ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు.ఈ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జీఎం జి.వి. కోటి రెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు మరియు జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి ఏఎస్సై రాజయ్య

తరిగొప్పుల మండలం: ప్రజా గొంతుక నవంబర్ 06. గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని ఏఎస్సై రాజయ్య అన్నా రు. గురువారం మండల కేంద్రంలోని ఏఎస్సై ఆధ్వర్యంలో 'సైబర్ నేరాలు, పిల్లలపై వాటి ప్రభావం' అనే అంశంపై అవగాహన స దస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిందని, పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉందని తెలిపారు. 2019 సంవత్సరం నుంచి పోల్చుకుంటే ప్రస్తుతం క్రైమ్ రేటు 60 శాతా నికి పైగా పెరిగిందన్నారు. ప్రతీ ఒక్కరు అప్ర మత్తతతో ఉండాలని, కొత్త వ్యక్తులు ఎవరు ఫోన్ చేసినా వారికి వ్యక్తిగత విషయాలు చెప్పరాదని తెలిపారు. అదేవిధంగా పిల్లలకు రాత్రి పూట ఎక్కువ సమయం పెద్ద ఫోన్లు ఇవ్వరాదని సూచించారు. ప్రతీ ఒక్కరు హెల్ప్‌లైన్ 100ను వినియోగించుకోవాలని, అదేవిధంగా ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే గోల్డెన్ అవర్‌లోనే 1930కు ఫోన్ చేయాలని తెలిపారు.



## విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన కు చెకుముకి దోహదం చేస్తుంది

జిల్లా ఎస్పీ కె, నరసింహా, నేడు చెకుముకి పాఠశాల స్థాయి పరీక్షప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 06)సూర్యాపేట: విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన కు చెకుముకి దోహదం చేస్తుందని జిల్లా ఎస్పీ కె, నరసింహ అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ను ఆయన తన ఛాంబర్ లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలపై అభిరుచిని పెంపొందించుకోని విద్యార్థి దశలోనే సైన్స్ విషయాలపట్ల లోతైన అవగాహన కు దోహదపడే చెకుముకి పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా మూఢనమ్మకాల నుండి బయటపడవచ్చు అని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని 8, 9, 10వ తరగతి విద్యార్థులు నేడు నిర్వహించే ఈ పరీక్షలో పాల్గొనే విధంగా ప్రధానోపాధ్యాయులు సహకరించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు కోరారు.పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో మొత్తం నాలుగు దశల్లో నిర్వహించే ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయపడతాయని జిల్లా గౌరవాధ్యక్షులు వనమాల వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు, వనమాల వెంకటేశ్వర్లు, చెకుముకి కన్వీనర్ తల్లాడ రామచంద్రయ్య, దేవరశెట్టి నాగరాజు, వల్లపట్ల దయానంద్, సురేష్ కుమార్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మానవ సేవయే మాధవ సేవ

దుప్పట్ల పంపిణీ చేసిన షా ఖాన్ జగిత్యాల జిల్లా నవంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా పలు పట్టణ ప్రాంతాల్లో దుప్పట్ల పంపిణీ చేసిన షా ఖాన్ ప్రార్థించే పెదవులకన్నాసహాయం చేసే చేతులు మిన్న,చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఏ ఒక్క బీదా వారు వృద్ధులు చలి లో ఎలాంటి బాధ కలగకుండా వెచ్చగా మరియు స్వేచ్ఛగా పడుకోవాలనే ఉద్దేశ్యం తో ముందడుగు వేసిన కోరుట్ల సమాజిక కార్యకర్త షా ఖాన్ (థర్డ్ ఐ సెక్యూరిటీ సొల్యూషన్ (ప్రొప్రైటర్ షా ఖాన్) తన టీమ్ తో 5/11/2025 రోజున రాత్రి కోరుట్ల, జగిత్యాల, మెట్ పల్లి, పట్టణాల్లో దాదాపు 120 దుప్పట్లు బస్టాండ్ మరియు ప్రధాన కూడలిలో పంచడం జరిగింది.కార్యక్రమంలో షా ఖాన్ మాట్లాడుతూ చలి వలన ఎందరో వృద్ధులు పెరాలసిస్ బారిన పడి ఆసుపత్రుల పాలు కావద్దు అనే ఉద్దేశ్యం తో మా వంతు చిన్న అడుగు వేస్తున్నాము మున్ముందు ఇంకా ఎన్నో సమాజిక కార్యక్రమాలు చేబాదుతాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఉసమా, ఫార్దీన్, ఒమాన్, ఆఫ్నాన్, అర్బాజ్, అమీర్,ఆధ్నాన్, జగిత్యాల సమాజిక కార్యకర్త రియాజుద్దీన్, అక్బర్, శాను, తదితరులు పాల్గొన్నారు.



## సిమెంట్ అక్రమ తరలింపు

కొత్తగూడెం ఏరియాలో సింగరేణి విజిలెన్స్ దాడి ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 6/ సింగరేణి సంస్థ కాంట్రాక్ట్ పనుల కోసం కేటాయించిన సిమెంటును అక్రమంగా బయట మార్కెట్‌కు తరలిస్తున్న వ్యవహారాన్ని సింగరేణి కార్పొరేట్ ఎస్ %ఁ% పీసీ స్టోర్స్ అండ్ ప్రొక్యూర్మెంట్ కోఆర్డినేషన్ సిబ్బంది గుర్తించి, ఆ సిమెంటును స్వాధీనం చేసుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి:కొత్తగూడెం ఏరియాలో సింగరేణి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లకు, పనుల నిర్వహణ నిమిత్తం సంస్థ తరపున సిమెంటు సరఫరా అవుతుంది. ఈ సిమెంటును బయటి మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు సంస్థ అందిస్తుంది. అయితే, ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేసుకుంటున్న ఒక బినామీ కాంట్రాక్టర్, సింగరేణి నుంచి పొందిన సిమెంటు బస్తాలను కొత్తగూడెం విద్యానగర్ కాలనీలో అమ్ముకుంటున్నట్లుగా సమాచారం ఆధారంగా రంగంలోకి దిగిన ప్రత్యేక పార్టీ సిబ్బంది తనిఖీ నిర్వహించి, అక్రమంగా విక్రయానికి సిద్ధంగా ఉన్న సిమెంటు బస్తాలను పట్టుకుని, ఎస్ %ఁ% పీసీ సిబ్బందికి అప్పగించారు.ఈ ఘటనపై సింగరేణి విజిలెన్స్ అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టారు.సిమెంటు ఎక్కడి నుంచి తరలించారు? ఎవరి పేరు మీద సిమెంటు కేటాయించబడింది? కేటాయించిన సిమెంటును పనులకు వాడకుండా, నాసిరకం పనులు చేసి మిగిలిన సిమెంటును అమ్ముకున్నారా?తదితర అంశాలపై విజిలెన్స్ అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు.ఈ దాడుల్లో జమేదార్ వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, అలాగే ఇంటలిజెన్స్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం07నవంబర్2025



## రైతు వేదికలో జీవనజ్యోతి మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం..

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక మండల సమాఖ్య సమావేశానికి 20 సంఘాల నుండి అధ్యక్షులు హాజరు కావడం జరిగింది వారి ఎజెండా అంశాలు వనిత టీ స్టాల్ గూర్చి ఐకెపి కొనుగోలు కేంద్రాల గూర్చి అంగన్వాడి మరియు ప్రభుత్వ స్కూల్లో యూనిఫాంలో గూర్చి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఈ కార్యక్రమం మార్చి 8, 2024 రోజున ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించింది ఇందులో సోషల్ మొబిలైజేషన్ ప్రభుత్వము కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలి అనే ఉద్దేశంతో ముందుకు వెళుతుంది రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది మాత్రమే సంఘాలలో ఉన్నారు మరో 30 లక్షల మందిని సంఘాలుగా చేర్పించే ఉద్దేశంతో సీఈవో దివ్య ఆదేశాలు జారీ చేశారు ఇందులో మహిళా సంఘాలు ,వికలాంగుల సంఘాలు, వృద్ధుల సంఘాలు, కిశోర బాలికల సంఘాలు ఇలా ఏర్పాటు చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో ఏపీఎం పిట్టల నరేందర్ సీసీలు కుమారస్వామి, రాములు, రామచంద్రం, సీనియర్ సి ఆర్ పి మంజుల, రాధిక తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలు

జగిత్యాల జిల్లా నవంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా టీడబ్ల్యూజెఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలోఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ హాల్లో టిడబ్ల్యూజెఎఫ్ సంఘ సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో పాల్గొన్న టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ ఇమ్రాన్, రవీందర్రావు లు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని కొనియాడారు. ఈ సంఘం దేశంలోనే ప్ర ప్రథమ జర్నలిస్టు సంఘం అని తెలిపారు. ఐఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంజీవ రాజ్, ఆర్ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ముబిన్, దశరథం, సంయుక్త కార్యదర్శులు కాంతారావు, మాకు రాయలింగం, ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగారెడ్డి , ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, సంఘ సభ్యులు, నరేందర్ రావు, బాస మహేష్, శ్రీధర్, కృష్ణ కుమార్, గంగాధర్, రమేష్, అజయ్ కుమార్, రాజశేఖర్, సతీష్ రెడ్డి, సురేష్, అబ్దుల్ కరీం, రాజ్ కుమార్ , జి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.








## జిల్లాస్థాయి క్విజ్ కీ ఎన్నికైన పెద్దపులి నాగారం హై స్కూల్ విద్యార్థులు

మహేశ్వరం మండల కేంద్రంలో పలు పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, పోటీలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 06:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో పలు పాఠశాలల్లో.. టిఎస్ఏటి మరియు టిజిహెచ్ఎంఎ వారి ఆధ్వర్యంలో క్విజ్, మరియు వ్యాసరచన పోటీలకు పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన.. ఎండి ఫయాజ్, జిల్లా స్థాయికి ఎన్నికవ్వడం జరిగింది మరియు మండల్ స్థాయిలో స్రవంతి ఎన్నికవ్వడం జరిగింది విద్యార్థులు జిల్లాస్థాయి మరియు మండల స్థాయి లో ఎన్నికైన సందర్భంగా.. స్కూల్ యజమాన్యం తోపాటు ప్రిన్సిపల్ వెంకటయ్య గౌడ్, మరియు గ్రామస్తులు పెద్దలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

# జమ్మికుంటప్రభుత్వజూనియర్ కళాశాలలో

## లెక్చలర్లపంచాయతీలు కలకలం విద్యార్థులకు భారం

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు కళాశాలలో లెక్చరర్ పెడుతున్న ఇబ్బందికి - పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేస్తారా లేక - విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తారా సామాజిక కార్యకర్త గట్టు సాయిరాంజమ్మికుంట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత పది రోజుల నుంచి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయంపై సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల మధ్య విభేదాలు ఏర్పడి ఆ విభేదాలు కాస్త విద్యార్థులపై చూపించడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ విద్యార్థులపై నానా రకాల మాటలతో ఇబ్బందులు పెడుతుంది పరీక్ష ఫీజు డేట్ వచ్చినప్పటికీ విద్యార్థులు ఫీజు చెల్లిస్తామని వెళ్తే నేను ఫీజు తీసుకోను, మీరు ఎవరికి చెప్తారో చెప్పండి నేను మీ అంతు చూస్తా అని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తుంది ఒక పక్క ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సంఖ్యలను పెంచడానికి ప్రభుత్వం చూస్తూ ఉంటే మరో పక్క ఈ యొక్క లెక్చరర్లు వారి వారి మధ్య విభేదాలతో అవి పిల్లల మీద తీస్తున్నారు ఈ విషయంపై నేరుగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ప్రశ్నించగా ప్రశ్నించిన మాపైన కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు చెప్పుతూ ఫోన్లో ఫోటోలు వీడియోలు తీస్తూ నోటికి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరించారు వార్త వివరాలు తీసుకుందామని వచ్చిన మీడియా సోదరుల పైన కూడా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించింది ఈ విషయంపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడితే ఆ మేడంకు ఇప్పటికి చాలా సార్లు చెప్పాము కానీ ఆమె మారట్లేదు అనే విషయం వారు తెలియజేశారు ఈ విషయంపై ఎవరికి చెప్పాలో తెలియక జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి విద్యార్థులతో కలిసి సిఐ గారికి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించారు ఈ విషయంపై వెంటనే కలెక్టర్ స్పందించి ఈ విధంగా వ్యవహరించిన టీచర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ఏబీవీపీ టౌన్ ప్రెసిడెంట్ పలిక నిరూప్ ,ఆరిఫ్, శేషాంక్,అఫ్రిది , శివ, కళాశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.










## గ్రామీణ యువత క్రీడలో రాణించాలి.

యువకులకు వాలీబాల్, నెట్ అందించిన దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు శ్రీరాముల పల్లి గ్రామంలో స్పోర్ట్స్ ఆడుకునేటువంటి గ్రామ యువకులకు వాలీబాల్,నెట్ బహుకరించిన జమ్మికుంటమాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు.తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం గ్రామ యువకులు రాకేష్, వరుణ్,నాగరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి కొనుగోలు చేయాలి ఖబర్దార్

పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరీ రాము, డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పత్తి పంట ను సిసిఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి ని కొనుగోలు చేయాలని డిమాండ్.జమ్మికుంటలో తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరీ రాము, మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రైతుల నుండి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం రైతులను మోసం చేయడమేనని ప్రభుత్వమే నిర్ణయించిన నిబంధనలను ప్రభుత్వమే నీరుగార్చుతూ కార్పొరేట్ వ్యాపారులకు లాభాలు చేకూర్చేందుకు కుట్ర పన్నుతున్నదని కష్టించి పనిచేసిన రైతుల కడుపు కొడుతున్నారని ఈ నిర్ణయం సరైంది కాదని దీనివల్ల రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితి లేదని ఇదే అదునుగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతుల కడుపు కొట్టే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఎకరాకు 12 క్వింటాల పత్తిని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వాతావరణం అనుకూలించక సీసీఐకి రైతులు తీసుకొస్తున్న పత్తిలో అధిక తేమ శాతం పేరుతో తక్కువ ధరను రైతుకు చెల్లించి రైతుల కడుపు కొడుతున్నారని ప్రభుత్వం స్పందించి తేమశాతం నిబంధనలను ఎత్తివేయాలని కొరారు.రైతులకు ఇబ్బందికరంగా మారిన కంపాస్ కిసాన్ యాప్ వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ వారు పునః పరిశీలించి పాత పద్ధతి ద్వారానే రైతులకు అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజూ

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం మండలం మాజీ అధ్యక్షులు కందుల కృష్ణ అర్జున్భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/6 జగ్గారం.గ్రామపంచాయతీలో అశ్వాపురం మండల ఎస్సీసెల్ చల్ల రాజేష్ .నూతనంగా ఏర్పాటు చేసిన విహార్ వరుణ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్.సీనియర్ నాయకులు కందులు కృష్ణార్జున్ ఈ కార్యక్రమంలో.ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు ఎన్న అశోక్ . గ్రామపంచాయతీ ఎక్స్ సర్పంచ్ సున్నం రాంబాబు , పినపాక నియోజకవర్గ నాయకులు మామిళ్ళ రాము,లంకెల రమేష్, మండల సీనియర్ నాయకులు కంసాని సత్యనారాయణ , ఎండ్ల బలరాం , నిన్న లక్ష్మణరావు , మరియు.మండల యువజన నాయకులు, తాటి బద్రి,వల్లే పోగు రాము, బానోత్ నాగేష్,లాకావత్ రామారావు మల్లె బోయిన ప్రశాంత్, మేకల లక్ష్మణరావు, లకవత్ రాజశేఖర్, శెట్టిపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు..




# చర్ల హైస్కూల్లో ఆంగ్ల

## ఉపాధ్యాయురాలని డిప్యూటేషన్ రద్దు చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఉన్న హైస్కూల్లో 250 మంది విద్యార్థులకు ఇద్దరు ఇంగ్లీష్ టీచర్లు విద్యభ్యసిస్తా ఉన్నారు.అక్కడ ఉన్నటువంటి ఇద్దరు ఇంగ్లీషు టీచర్లలో ఒక టీచర్ని డిప్యూటేషన్ పై పంపించారు. ఇది కరెక్ట్ కాదు అని గతంలో అడిగితే డిఇఓ గారు స్వయంగా మాట్లాడి ఆ డిప్యూటేషన్ రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చదాన్ని నిరసిస్తూ తిరిగి ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు నియమించాలని కోరుతూ ప్రగతిశీలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ పిడిఎస్యు మండల నాయకులు సోంపెల్లి జై కుమార్ మాట్లాడుతూ చర్ల మండలం పూర్తిగా వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతమని ఇక్కడ రెక్కాడితే డొక్కాడని ప్రజలు ఎక్కువమంది ఉన్నారని వారి పిల్లలని ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకి పంపి చదివిస్తుంటే ఒక్కసారిగా మధ్యలో ప్రధాన సబ్జెక్ట్ అయిన ఇంగ్లీషు టీచర్ సరిత ని డిప్యూటేషన్ పై పంపించారు దీనితో వెనుకబడినటువంటి విద్యార్థులకు నష్టం చేకూర్చి ఫలితాలు రాకుండా ఉండే అవకాశం ఉంది. వెనకబడ్డటువంటి విద్యార్థులను అభివృద్ధి చేస్తామని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతామని చెప్పి చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పి విద్యార్థులను పంపిస్తుంటే చదువులకు దూరం చేయడం కోసం ఈరోజు ఉన్న ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపిస్తున్నారని ఈ పద్ధతులని మార్చుకోవాలని వారు గుర్తు చేశారు.ఇప్పటికైనా డీఈఓ జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని తక్షణమే డిప్యూటేషన్ రద్దుచేసి ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నాం. ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులు చదువుకొని అటు ఉపాధ్యాయులని రిసల్ట్ రాలేదని పేరుతోటి వారిపై చర్యలు ఇటు ఉపాధ్యాయులు లేక చదువుకోలేక విద్యార్థులు ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది కాబట్టి అవసరమైతే విద్యార్థులు చదువులేక కూలీ ఇతర పనులకు పోయే అవకాశం ఉందని ఇవి దృష్టిలో పెట్టుకొని డీఈవో కలెక్టర్ స్పందించాలని కోరుతున్నాం .ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పివైఎల్ నాయకులు సోంపల్లి జయకుమార్ ప్రేమ్చంద్ అజయ్ కిరణ్ హర్షిత్ జస్వంత్ రమ రాణి తదితరులు పాల్గొన్నారు.



# ఐలాపురంలో మూడేళ్ల బాలునిపై వీధి కుక్క దాడి

జగిత్యాల జిల్లా నవంబర్ 6 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపురం గ్రామంలో మారంపెల్లి అరవింద్ కుమారుడు రియాన్ష్ మూడు సంవత్సరాలు ఇంటి ముందు ఆడుకోగా బాలుని పై వీధి కుక్క దాడి చేసినట్లు తండ్రి అరవింద్ తెలిపారు. తమ వీధిలో చాలా రోజులుగా వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ, ప్రజలను కరుస్తూ దాడి చేస్తున్నాయన్నారు. గురువారం సాయంకాల వేళలో తమ కుమారుడు ఇంటి ముందు ఆడుకోగా వీధి కుక్క దాడి చేయడం జరిగిందని, బాలునికి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా స్వైరవిహారం చేస్తూ, పిల్లలను, వృద్ధులను దాడి చేస్తూ, కరవడంతో, వీధుల్లో నడవలంటేనే ప్రజలు జంకుతున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఈ వీధి కుక్కల బెడద నుండి తమను కాపాడాలని అందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో పాపన్నపేటకు ప్రోత్సాహక బహుమతి



ప్రజాగొంతుక (పాపన్నపేట, నవంబర్ 6) హైదరాబాదులో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ జానపద నృత్య పోటీల్లో పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి దక్కింది, ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా జట్లు పాల్గొన్నాయి, బహుమతి పొందిన పాపన్నపేట జట్టుకు హైదరాబాద్లో గురువారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో ఏఎస్పీడి రాజీవ్ ప్రశంస పత్రాలు, మెడల్స్ అందించారు, పాపన్నపేట ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ప్రోత్సాహక బహుమతి అందడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా వజ్రోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక జనగామ,నవంబర్ 06:దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ గౌడ్ అన్నారు. ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతక్రింది కృష్ణమూర్తి పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు మాట్లాడుతూ ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు చింతల మధుకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల నర్సింగమ్,నాయకులు దామెర రాజు,ఈగం సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక వర్ధన్నపేటవర్ధన్నపేట మండలంలోని రామవరం దివిటీపల్లి బండౌతపురం కట్రియాల్ ల్యాబర్తి వెంకట్రావుపల్లి గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించారు. వర్ధన్నపేట పీ.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో డీసీ తండా. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల కలసి ప్రారంభించారు రైతులకు తమ పంటలను సౌకర్యవంతంగా, నేరుగా ప్రభుత్వ మద్దతు ధరల వద్ద అమ్ముకునే అవకాశాన్ని కల్పిస్తున్నది. కేంద్రాలలో తేమ శాతం తగ్గించే యంత్రాలు వంటివి కూడా అందుబాటులో ఉండటం వల్ల రైతులకు అధిక లాభాలు ఎదురవుతున్నాయి. వర్ధన్నపేట ప్రాంతంలో రైతులు తమ ధాన్యాన్ని నేరుగా విక్రయించగలటం ద్వారా మధ్యవర్తితనం లేకుండా మంచి గెడుతనం పొందుతున్నారు వర్ధన్నపేటంలోని పంటల కొనుగోలును సమర్థవంతంగా నిర్వహించి రైతు అభివృద్ధికి దోహదపడుతుంది అని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, మహిళా సంఘాల అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు



# సైబర్ నేరాలు మాదక ద్రవ్యాలపై విద్యార్థుకు అవగాహన కార్యక్రమం




ప్రజా గొంతుక వర్ధన్నపేటవర్ధన్నపేట పట్టణంలోని ఫుస్కోస్ స్కూల్ ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వర్ధన్నపేట ఎస్.ఐ సాయిబాబా చేపట్టిన సైబర్ నేరాలు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, యువతలో చెడు వ్యసనాలు, ముఖ్యంగా మద్యం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అదేవిధంగా స్మార్ట్ ఫోన్ వినియోగించే ప్రతి కుటుంబం సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు జీవితం మెరుగు పరచుకోవడం కోసం చదువుపై దృష్టి పెట్టాలని ఏసీపీ నర్సయ్య సూచించారు అ ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరియు వర్ధన్నపేట పోలీస్ సిబ్బందీ ఫసియుద్దీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.